ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 29, డిసెంబర్ 2025 16 పేజీలు





## నిబద్ధతతో రాజకీయాలు చేస్తేనే మనుగడ

పదవులు శాశ్వతం కాదు. చేసిన పనులే శాశ్వతం

పెద్దలు జలగం వెంగళరావు స్ఫూర్తితోనే సత్తుపల్లి కీర్తి, ప్రతిష్ట పెంచుతా

గంగారంలో కోటి 50 లక్షలు పనులు శంకుస్థాపనలో మంత్రి తుమ్మల

2వ పేజీలో...



# మధిరలో.. సమగ్రాభివృద్ధి

రూ.3 కోట్లతో మున్సిపల్ నూతన భవనానికి భూమి పూజ

రాజకీయాలకు అతీతంగా మధిరను అభివృద్ధి చేసుకుందాం

స్వాతంత్ర పోరులో దేశానికి దిశా నిర్దేశంలో మధిరకు స్థానం

మధిర పట్టణ పేదల ఇళ్లకు త్వరలో భూమి పూజ

విద్య, టూరిజం హబ్‌గా మధిర నియోజకవర్గం

సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**మధిర డిసెంబర్ 28 ప్రభాతవార్త :** మధిర పట్టణాన్ని అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని రాజకీయాల కతీతంగా అభివృద్ధిలో కలిసి రావాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రజలను రాజకీయ పక్షాలను కోరారు. ఆదివారం మధిర పట్టణంలో మున్సిపాలిటీ నూతన భవన నిర్మాణానికి రూ.3 కోట్ల అంచనా తో చేపట్టనున్న నూతన భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

మధిర ప్రాంతానికి స్వాతంత్ర పోరాటంలో దిశా దశను నిర్దేశించిన అనేకమంది మహా నాయకుల పుట్టిన నేలగా ఈ ప్రాంతానికి ఓ ప్రాముఖ్యత ఉన్నదని గుర్తు చేశారు. వందేమాతరం ఉద్యమాన్ని ప్రజల్లో స్ఫూర్తి రగిలించే దిశగా సర్దార్ జమలాపురం కేశవరావు నేతృత్వంలో జరిగిన పోరాట పటిమను ఆయన ప్రస్తుతించారు. నల్లమల గిరి ప్రసాద్ లాంటి మహానాయకులు ఈ ప్రాంతానికి వన్నె తెచ్చారని ఎందరో మహా మేధావులు రాజకీయ ప్రజా ప్రతినిధులు ఈ ప్రాంతానికి

2వ పేజీలో...




# సొసైటీ విచారణ.. ఎందాకొచ్చిందో?

2వ పేజీలో...

దొంగ రైస్ మిల్లుల్ని కనిపెట్టినట్లేనా

వ్యవస్థని గుప్పిట్లో పెట్టుకున్నవారిదే పైచేయి అవుతుందా

మూడు నెల్లకు పైగా సాగనున్న అధ్యయనం

గడచిన ఐదేళ్ళకాలపు లావాదేవీలు తెరకెక్కుతాయా

వ్యవసాయ కళాశాల సమాచారం బయటికొచ్చిందా లేదా

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**
వేల రైతు కుటుంబాలను ఆర్ధికంగా నిలబెట్టి.,తనకంటూ ఓ ప్రతిష్ఠని మూటగట్టుకున్న అశ్వారావుపేట సహకార పరపతి సంఘం నిలువునా నీరుగారిపోయింది. లక్షలాది రూపాయల సొసైటీ సొమ్ముకి జమాఖర్చులు లేక, అసలేం జరిగిందో ఆడిటర్లకే అర్ధంకాక అప్రదిష్ఠ మూటగట్టుకున్న వ్యవహారాన్ని ప్రభాతవార్త గడచిన మూడు మాసాలుగా బయటపెడుతున్న సంగతి విదితమే. పాపం పండి ఇన్నేళ్ళకు ఇందులో సాగిన అరాచకాలు, అక్రమాలకు చరమగీతం పాడే శుభఘడియలు దగ్గర పడినట్లే అనుకుంటున్నారంతా. అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎవి రాజశేఖర్‌ని విచారణాధికారిగా., తెలంగాణా సహకార చట్టం 1964 లోని సెక్షన్ 51 ప్రకారం ఎంక్వయిరీ జరిగి.,అనేక అంశాలు

# మైమరిపించిన కృష్ణావతారం

ఎంతగానో ఆకట్టుకున్న ఏరు ఉత్సవాలు

పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

మిథిలా స్టేడియంలో పులకరింపజేసిన సాంస్కృతిక కార్యక్రమాలు



16 లో..

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త



## సత్తుపల్లి వద్ద.. ఘోర.. రోడ్డు ప్రమాదం

అక్క, తమ్ముని్న మింగేసిన హైవే రోడ్డు

హైవే రోడ్డుపై స్తంభించిన ట్రాఫిక్

సత్తుపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త
పుట్టింటి నుండి అత్తగారింటికి ద్విచక్ర వాహనంపై భర్త తమ్ముడితో వస్తుండగా సత్తుపల్లి సమీప తమ్మిలేరు వంతెన వద్దకు రాగానే ఖమ్మం వైపు నుండి వెనక నుండి వచ్చి లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో అక్కడ అక్కడే అక్క తమ్ముడు

2వ పేజీలో...

## మహానగరంగా మధిర సమగ్రాభివృద్ధి చేస్తా

(మొదటి పేజీ తరువాయి..)

ప్రాతినిధ్యం వహించి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారని అన్నారు. దేశ ప్రజలకు స్వాతంత్రాన్ని రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కల్పించిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన రోజు మధిరలో ప్రజాసేవ కోసం ప్రజల కు సుపరిపాలనను అందించేందుకు మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేసుకోవడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఈ నిర్మాణం భావితరాలకు ఒక స్ఫూర్తిదాయకమైన ప్రజా సేవలకు పట్టణ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. మధిర పట్టణాన్ని మహానగరంగా తీర్చిదిద్దే దిశగా తన ఆశయాల కు అనుగుణంగా ప్రణాళిక యుతంగా కృషి చేస్తున్నానని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేయడం ఒక బృహత్తర కార్యక్రమన్నారు. ఈ పనులు నిర్వహించే క్రమంలో ప్రజలకు తాత్కాలికంగా ఇబ్బందులు ఎదురైనా భవిష్యత్తులో ప్రజలకు ఆరోగ్యపరంగా పర్యావరణపరంగా మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. తాత్కాలికంగా ఏర్పడే చిన్న చిన్న సమస్యలను పెద్దవిగా చూపెట్టి రాజకీయాలు చేయాలనుకోవడం అభివృద్ధి కి విరోధులకు మాత్రమే ప్రయోజనమని ఇది ప్రజలు గుర్తించి మధిర కోసం చేసే అభివృద్ధి పనుల్లో రాజకీయాలకు అతీతంగా తోడ్పాటును సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. అలాగే మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ నిర్మాణం చేస్తున్నామని మహానగరాలకు మాత్రమే ఈ అండర్ గ్రౌండ్ వ్యవస్థ ఉంటుందనేది గుర్తించాలని ఆయన అన్నారు. మధిర పట్టణంలో ముంపు ప్రాంతాలుగా ఉన్న ఏరియాలలో ప్రకృతికి నీటి వనరులకు ప్రజా జీవనానికి ఇబ్బందులు కలగకుండా శాశ్వత చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పట్టణంలో పేద బడుగు బలహీన వర్గాలకు జి ప్లస్ వన్ టు నిర్మాణాల ద్వారా సొంతింటి కలను సహకారం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మధిర పట్టణంలో జవహర్లాల్ సెంటర్లో ఏర్పాటు చేసి విద్యావంతులైన యువతకు ఉపాధి అవకాశాల కోసం మెరుగైన శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాల ఐటిఐ కళాశాల లను కొత్త భవనాలను మంజూరు చేసి విద్య హబ్ గా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. మధిర పట్టణాన్ని మరింత విస్తరించడంతోపాటు ఈ ప్రాంత వ్యవసాయ రంగ పారిశ్రామికీకరణకు వీలుగా అవుటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మధిర ఎరుపాలెం మండలాల్లో పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే చర్యలో భాగంగా ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రధాన చెరువులను సర్క్యూట్ గా మార్చి అభివృద్ధి చేయడంతో పాటు పర్యాటకంగా ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. మధిర పట్టణంలో నూతనంగా కోర్టు భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. మెప్మా ద్వారా పట్టణం పేద మహిళలకు స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించనున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా మహిళలకు స్వయం ఉపాధి కోసం శిక్షణా తరగతులను ఉచితంగా అందజేయడంతో పాటు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలను అందించి వారిని ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని అన్నారు.రానున్న రోజుల్లో మధిర దశ దిశను అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్లే విధంగా చేపడుతున్న కార్యక్రమాల్లో అన్ని రాజకీయ పక్షాలు మేధావులు న్యాయవాదులు మీడియా ఉద్యోగ ఉపాధ్యాయుల సమిష్టి అభిప్రాయాలతో మధిరను అభివృద్ధి చేసుకునేందుకు కృషిచేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న తాను మధిర నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని మరోసారి వెల్లడించిన ఆయన అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో నూతన భవనాల నిర్మాణాలు విషయంలో ప్రత్యేకంగా అదనపు కలెక్టర్ ను నియమించి పర్యవేక్షించనున్నట్లు ఈ వేదికనుండే ఆదేశాలు జారీ చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. రాజకీయాలు ఎన్నికల వరకు మాత్రమేనని ఆ తర్వాత ఈ ప్రాంత ప్రజల కోసం అభివృద్ధి కోసం అందరం కలిసి పని చేద్దామని మరో మారు పేర్కొన్న ఆయన ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరరావు, కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ఉన్నారు.

## సొసైటీ విచారణ ఎందాకా వచ్చిందో

(మొదటి పేజీ తరువాయి..)

నమోదయ్యాయి. అవేమిటంటే.., అశ్వారావుపేట ప్రాథమిక సహకార పరపతి సంఘ అధికార్లు, ఇతరుల హక్కులు లేదా భావాలను పట్టించుకోకుండా అధికార అహంకారంతో (హై హ్యాండెడ్) వ్యవహరించిన తీరుపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఈ విచారణ సాగించి.., 2020 నుంచి 2025 దాకా ఈ సొసైటీలో సాగిన ప్రతీ లావాదేవీనీ అధ్యయనం చేసి వెళ్ళారు. ప్రతీ ఏడాదికి సంబంధించిన ధాన్య,మొక్కజొన్న సేకరణ వివరాలు, నాన్ క్రెడిట్, ఫర్టిలైజర్ బిజినెస్ తదితర రిజిస్టర్లు ఈ ఐదేళ్లవి పరిశీలించారు. ఆర్డర్ కాపీ అందిన కేవలం మూడు రోజుల్లోపుగా వీటిని విచారణాధికారి ముందర సమర్పించాలని కూడా ఇంచార్జి కార్యదర్శిని విచారణ తొలిరోజుల్లోఆదేశించడం జరిగింది. రికార్డులు చెదలు పట్టాయనో లేక ఇంకే కారణాలతోనో తప్పించే ప్రయత్నాలు చెల్లబోవని కూడా హెచ్చారించారానాడు.

### వ్యవసాయ కళాశాల సమాచారం అందిందా

వ్యవసాయ కళాశాలకు సొసైటీ నుంచి సరఫరా కాబడిన (అరువు) ఎరువుల బాపతు డబ్బుకి సంబంధించి సమాచారాన్ని సేకరించేందుకు విచారణని కేంద్రీకరించారు. రూ.4లక్షల 76వేల 996 లు మాయమైన సంగతిని ఇంతకు ముందే చెప్పాం. అసలీ లావాదేవీ ఏ సంవత్సరంలోదో, ఇప్పటిదాకా దీని గురించి ఎందుకు పట్టించుకోలేదో, కాలేజ్ వాళ్ళు ఇచ్చేశామని చెబుతున్నప్పుడు ఆ చెక్ద్వారా వచ్చిన డబ్బుని ఎవరు డ్రా చేశారో, ఇందులో ఎవరెవరి హస్తాలున్నాయో, అసలా తేదీ తెలితే ఎన్నాళ్ళుగా దీనిగురించి పక్కనపెట్టేశారో అంతా తేలిపోతుంది. ఇది చిన్న విషయం కాదు. ఇందులో చాలా పెద్ద తలకాయలుండే అవకాశముంది. కాగా కళాశాలనుంచి వివరాలు తెప్పించమని విచారణాధికారి ఆదేశించారు.,ఐతే మరా సమాచారం అందిందా లేదా అనేది తెలియాల్సి ఉంది. ఈ విషయంలో ప్రస్తుత ఇంచార్జి కార్యదర్శిదే బాధ్యత. అదేవిధంగా వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ నుంచి రావాల్సిన ఎరువుల విక్రయపు సొమ్ము రూ.83,600, అజ్ఞాతపు బ్యాంకు అకౌంట్కి అక్రమంగా దారిమళ్ళిన రూ.1,45,000లు వీటి తాలూకూ భాగోతాలు ముందు తేలాల్సి ఉన్నది. ధాన్యం, మొక్కజొన్న సేకరణ లో కూడా పెద్దఎత్తున గోల్మాల్ జరిగిందనే ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి. అన్నింటికన్నా మించి లక్షలాది రూపాయల విలువైన ధాన్యం చీకటిమార్గంలో వివిధ రైస్ మిల్లులకు వెళ్ళిపోవడాన్ని విచారణ చాలా సీరియస్గా తీసుకున్న విషయం ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. రైతు సంఘ నాయకులు చెన్నూరి రామకృష్ణ దీనిపై ప్రత్యేకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై విచారణ ఏమేరకు సాగిందో నివేదిక బయటకు వస్తే తప్ప తెలియదు. ఎందుకంటే ఇది చాలా పెద్ద నేరం. సొసైటీ ఆదాయానికి గండి కొట్టేసి, నేరుగా ప్రైవేటు వ్యాపారాన్ని చేశారు. అధికారిక ధాన్యసేకరణ కేంద్రాల్లో అనధికారిక దందా జరిగింది. ఈ అవినీతికి సంబంధించిన సమస్త విషయాలనూ రైతులముందుంచాల్సిన బాధ్యత విచారణాధికారికి ఉన్నది. రూ.20లక్షలకు పైగా విలువైన ధాన్యం దారిమళ్ళిందని అఫిషియల్గానే ప్రకటించారు. అందువల్ల ఖచ్చితంగా నిజాలు బయటకు రావాలనే డిమాండ్ పెరుగుతున్నది. అదేవిధంగా ఎరువులు పురుగుమందు విక్రయాల్లోనూ అక్రమాలు జరిగాయనీ అధికారికంగానే వెలువడింది. ఒకటికాదు అరకోటికి పైగా దోపిడీ జరిగినట్లు వాళ్ళే చెప్పిపోయారు. దీనిపైన ఏదేని చర్యలుంటాయా, లేక కాలయాపన, కాలదోషం పడుతుందా అనే అనుమానాలు సహజంగానే కలుగుతాయి. విచారణాంశాలకు సంబంధించి ప్రభాతవార్త సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించే ప్రయత్నం చేసింది. ఒకవేళ ఏదేని సాంకేతిక అవరోధాలు లేకుండా విషయం బయటకు వస్తే అంతా తేలిపోతుంది.

## సత్తుపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి..)

మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంతో అక్క తమ్ముడు లారీ కిందపడి చనిపోవడంతో భర్త కుతీవ్ర గాయాలు కావటంతో 108 ద్వారా సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి చికిత్స నిమిత్తం తరలించారు. ఖమ్మం టు రాజమండ్రి హైవే రోడ్డు కావడంతో ఈ రోడ్డు ప్రమాదం వల్ల ట్రాఫిక్కు అర్ధగంటకు పైగా రోడ్డుకి ఇరువైపులా అర కిలోమీటర్ పైగావాహనాలునిలిచిపోయాయి. సమాచారం తెలుసుకొని సీఐ తుమ్మలపల్లి శ్రీహరి సిబ్బందితో వచ్చి ట్రాఫిక్ ను పునరుద్ధరించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పెనుబల్లి మండలం సూరయ్య బంజర గ్రామానికి చెందిన పుచ్చ తేజస్విని (21) తమ్ముడు పుచ్చా దేవేందర్ భర్త తోట మధులతో ముగ్గురు ద్విచక్ర వాహనంపై అత్త మామల ఇల్లు అయినా చింతలపూడి మండలం కంద్రికగూడెం వైపు వెళుతుండగా సత్తుపల్లి ఊరు శివర తమ్మిలేరు వంతెన సమీపం రాగానే ఖమ్మం వైపు నుండి వస్తున్న లారీవెనుక నుండి వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనటంతో తేజస్విని తమ్ముడు దేవేందర్ లారీ కిందపడి అక్కడ కక్కడే మృతి చెందారు. భర్త మధుకి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108 ద్వారా ఏరియా హాస్పిటల్ కి తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ ఆపకుండా వెళ్ళటంతో పోలీసులు లారీ కోసంగాలిస్తున్నారు. తమ్మిలేరు వంతెన వద్ద రోడ్డు గోతులు మయం కావడం వల్ల ఇక్కడ పలుసార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. తేజస్విని కి ఏడాది క్రితమే వివాహం కాగా, సెలవులకు వచ్చిన తమ్ముడు దేవేందర్ దమ్మపేట మండలం మారప్పగూడెం ఎస్టీహాస్టల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. అక్క తమ్ముడు మృత దేహాలను సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. తీవ్ర గాయాలైన భర్త తోట మధును మెరుగైన వైద్యం నిమిత్తం విజయవాడ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు సీఐ తుమ్మలపల్లి శ్రీహరి తెలిపారు.



## నిబద్ధతతో రాజకీయాలు చేస్తేనే మనుగడ

**పదవులు శాశ్వతం కాదు. చేసిన పనులే శాశ్వతం**

**పెద్దలు జలగం వెంగళరావు స్ఫూర్తితోనే సత్తుపల్లి కీర్తి, ప్రతిష్ట పెంచుతా**

**గంగారంలో కోటి 50 లక్షలు పనులు**

**శంకుస్థాపనలో మంత్రి తుమ్మల**


**సత్తుపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త**

కోట్ల రూపాయలు సంపాదించిన రాజకీయాల్లో నిబద్ధతతో పనిచేస్తేనే ఎవరికైనా మనుగడ ఉంటుందని, రాజకీయాలు పదవులు శాశ్వతం కాదని చేసిన పనులే శాశ్వతంగా ఉంటాయని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధిలో గంగారం,కిష్టారం ,గ్రామాలుపోటీపడేవని నా చిన్నతనంలో చూసేవాడినని నేడు దాసరి వెంకట్రామిరెడ్డి తనయుడు మధుమోహన్ రెడ్డి గ్రామానికి చేసే అభివృద్ధి కార్యక్రమాలు చూస్తున్నాననిఈ సందర్భంగా తుమ్మల గుర్తు చేశారు. గంగారం గ్రామంలో మండల కాంగ్రెస్ యువనేత గ్రామాభివృద్ధి దాత దాసరి మధుమోహన్ రెడ్డికోటి యాభై లక్షల రూపాయల సొంత నిధులతో ఇంటిగ్రేటెడ్ పంచాయతీ భవనం, ప్రకాష్ నగర్ లో సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు సమక్షంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గానికి పెద్దలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సర్దార్ స్వర్గీయ జలగం వెంగళరావు అభివృద్ధి చేసి పేరు ప్రఖ్యాతలు తెచ్చారని, వారి స్ఫూర్తితో తాను నియోజకవర్గ కీర్తి ప్రతిష్టలు మరింత పెరిగే విధంగా కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా తుమ్మల గుర్తు చేశారు. సత్తుపల్లికి పూర్వికులు ద్వారా మంచి పేరు ఉందని ఆ పేరును కాపాడుకుంటూ వచ్చామని, ఎవరో బయట వ్యక్తులు వచ్చి ఏవో చేస్తుంటారు, అవన్నీ మనం పట్టించుకునే అవసరం లేదని ఆయన అన్నారు. ఇటీవల హవాలా నేరాలతో కొంతమంది కోడిపందాలు పేకాట, క్రికెట్ బెట్టింగులు, ఇసుక దందాలుపేరు పేరుతో వస్తున్నారని అలాంటి వారిని పట్టించుకునే అవసరం లేదని , ఈ విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందుకు మంత్రి తుమ్మల సూచించారు. గోదావరి జలాలను బేతపల్లి చెరువులోకి వచ్చే ఏడాదిలో తీసుకొచ్చే భాగ్యం శ్రీరామచంద్రుడు కల్పించాడని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారిని సంక్రాంతి నుండి ప్రజలకు అనుసంధానం చేస్తామని 40 నిమిషాల్లో ఖమ్మం చేరుకోవచ్చని మంత్రి చెప్పారు. గ్రామంలో ఎస్సీలు ఎస్టీలు బీసీలు ఉన్న అన్ని రకాల కులాల వారికి కమ్యూనిటీ హాళ్లు ఏర్పాటు చేసిన మధుమోహన్ రెడ్డి కోరిన విధంగా గ్రామంలో ఆర్డబ్ల్యూఈ స్థలాన్ని పరిశీలించమని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు మంత్రి సూచించారు. ప్రతి ఊరికి అన్ని సౌకర్యాలు కల్పించే అవకాశం భగవంతుడు మీ ద్వారా నాకు కల్పించాడని జిల్లాకి ఏ అవకాశం వచ్చిన ముందు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందుకు ఇచ్చిన తర్వాతనే మిగతా ప్రాంతాలకు ఇస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల గుర్తు చేశారు. కోట్ల రూపాయలతో గ్రామానికి అభివృద్ధి పనులుచేసిన మధుమోహన్ రెడ్డి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాకర్ల రేవతిని గ్రామ ప్రజలు గెలిపించినందుకు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామంలో తన సొంత ఖర్చులతో ప్రజలకు అవసరమైన పనులు చేస్తున్న గ్రామ నాయకులు దాసరి మధుమోహన్ రెడ్డికి మా ద్వారా,ప్రభుత్వం ద్వారా తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తూ ఉంటామనిఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు అన్నారు. గ్రామంలో ఖాళీగా శిథిలావస్థలో ఉన్న మూడు ఎకరాల ఆర్డబ్ల్యూఈ స్థలాన్ని పేదల ఇళ్ల స్థలాలకు కేటాయించాలని గ్రామాభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద లకు సభా ముఖంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, సర్పంచ్ కాకర్ల రేవతి, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీ పి వసుంధర యాదవ్, ఐపీఎస్, మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి, సర్పంచులు మందపాటి మోనిక రెడ్డి ,ధారావత్ సునీత కృష్ణ, తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, ఎంపీడీవో సిహెచ్ సత్యనారాయణ, పంచాయతీరాజ్ డి ఈ వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, దొడ్డ శ్రీనివాసరావు, స్థానికులు కోలగాట్ల చెన్నారావు, కావేటి అప్పారావు, జలుపెల్లి వాసు, తదితరులతోపాటుపలుశాఖల అధికారులు, అనధికారులు హాజరైన వారిలో ఉన్నారు.

## సర్పంచ్‌లను అభినందించిన తుమ్మల, ఎమ్మెల్యే

*తల్లాడ, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్‌లుగా ఎన్నికైన కొత్త వెంకటగిరి



సర్పంచ్ దీవెల వెంకటేశ్వరరావు, గోపాలపేట సర్పంచ్ తాళ్ళ సుధారాణిలను వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అభినందించారు. ఆదివారం సత్తుపల్లి పర్యటనలో ఉన్న తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాగమయిలను కలవగా వారు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయితీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగదేవిపాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, గోపాలపేట సర్పంచ్ నున్నా పెద్ద తిరుమలరావు, కొత్త వెంకటగిరి ఉప సర్పంచ్ చారి, తాళ్ళ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ముగ్గురు సర్పంచ్‌లపై కేసు నమోదు

*తల్లాడ, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

గత ప్రభుత్వ హయాంలో గ్రామపంచాయితీల పెండింగ్ బిల్లులు





మంజూరు చేయాలని సోమవారం తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి వెళుతున్న మాజీ సర్పంచ్‌లు నల్లమోతు మోహన్‌రావు, వజ్రాల రామిరెడ్డి, శీలం కోటారెడ్డిలను పోలీస్‌లు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ముందు జాగ్రత్త చర్యగా పోలీస్‌లు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా మోహన్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తైనా చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదని ఆరోపించారు.

## విజయోత్సవ సభలో మాజీ ఎమ్మెల్యే సండ్ర

*తల్లాడ, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో సర్పంచ్‌గా ఎన్నికైన వనిగండ్ల మాధవరావు విజయోత్సవ సభలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు ఎల్లమ్మ తల్లి ఆలయంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న సండ్రతో పాటు సర్పంచ్ వనిగండ్ల మాధవరావు సోదరుడు అశోక్, మాజీ సర్పంచ్ వనిగండ్ల అలేఖ్య, ఆలయ అర్చకులు సన్మానించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.



## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వైరా ప్రెస్ క్లబ్ ఆద్వర్యం లో ఎంఎల్ఏ కి వినతి

*వైరా టౌన్ డిసెంబర్ 28 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని,ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించి భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ ఆదివారం ఎంఎల్ఏ మాలోత్ రాందాస్ నాయక్ వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే నాలుగు రోజులు



హైదరాబాద్ వెళ్లి వస్తానని రాగానే ప్రెస్ క్లబ్ కు స్థలం చూస్తానని ,మీరు కోరినట్లు ప్రెస్ క్లబ్ భవనానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అంతే గాక ఇళ్ల స్థలాల కోసం లిస్ట్ తయారు చేసి ఇవ్వాలని అన్నారు. ఇళ్ల స్థలాల కోసం స్థల సేకరణ,కేటాయింపుకు ఆదేశించినా, రెవెన్యూ అధికారులు చేసిన నిరక్ష ్యంl కూడా ఆలస్యానికి కారణం అన్నారు. ఏమైనా ఈ రోజు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో న్యాయమైన కోర్కెలతో ముందుకు రావటం సంతోషం గా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్టులు పారుపల్లి కృష్ణారావు,మేడ సుర్య ప్రసాద్, సూతకాని ప్రేమ్ చంద్ ,పులి కృష్ణార్జున రావు ,గొల్లమందల విజయ్, భూక్య శ్రీను, నందిగామ మనోహర్,వెన్నపూస వీరారెడ్డి ,ఆది శ్రీకాంత్ ,సత్తెనపల్లి లక్ష్మాచారి ,ధర్మపురి రవితేజ, మామిళ్ళపల్లి విజయ్, గొల్లమందల బాబు, మోదుగు వినోదు, నల్లమోతు శ్రీనివాసరావు, రేచర్ల నాగరాజు, గుండ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## యూరియా యాప్..రైతులకు శిక్ష..

*ఖాసిం కొణిజర్ల డిసెంబర్ 28 ప్రభాత వార్త:*

యూరియా కొరత రైతులను తీవ్ర మానసిక ఆందోళనకు గురి చేస్తుందని అఖిల భారత రైతు కూలీ సంఘం ఖమ్మం జిల్లా నాయకులు ఎస్.కె ఖాసిం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సింగరాయపాలెం గ్రామంలో మొక్కజొన్న పైరును పరిశీలించి రైతులతో మాట్లాడారు.ప్రస్తుత యాసంగి సమయంలో తెలంగాణ రాష్ట్రంలో మొక్కజొన్న, మిరప, యాసంగి వరి పంటలు సాగు చేస్తుండగా,అందులో ప్రధానంగా మొక్కజొన్న పంటకు అవసరమైన యూరియా కొరత రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు.యూరియా పంపిణీ పేరుతో ప్రభుత్వం యాప్‌లు తీసుకురావడం వల్ల రైతులపై అదనపు భారం పడుతోందని విమర్శించారు. చాలా మంది రైతులకు చదువు లేకపోవడం, సెల్‌ఫోన్లు లేకపోవడం, ఉన్నా బ్యాలెన్స్ లేదా యాప్ పరిజ్ఞానం లేకపోవడం వల్ల యూరియా ఎలా పొందాలో తెలియని పరిస్థితి ఉండడంతో రైతులపాలిట శాపంగా మారిందని, ఇలాంటి పరిస్థితుల్లో రైతులు పంటలు ఎలా పండించాలంటూ ప్రశ్నించారు.గోడౌన్లలో యూరియా నిల్వలు ఉన్నప్పటికీ, వ్యవసాయ అధికారుల ద్వారా నేరుగా రైతులకు పంపిణీ చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యమని ఆరోపించారు. ఇప్పటికే అధిక వర్షాలు, తుఫాన్ల వల్ల పత్తి పంట నష్టపోయి రైతులు అప్పుల్లో కూరుకుపోయారని, ఇలాంటి సమయంలో మొక్కజొన్న పంటకు అత్యవసరమైన యూరియా అందకపోవడం తీవ్ర ఆవేదనకు కారణమవుతోందన్నారు.మొక్కజొన్న పంట నత్రజనిపై ఎక్కువగా ఆధారపడుతుందని, ముఖ్యంగా 20 నుంచి 40 రోజుల మధ్య యూరియా పడకపోతే పంట ఎదుగుదల ఆగి దిగుబడి తీవ్రంగా తగ్గుతుందని వివరించారు. ఒకవైపు "సరిపడా నిల్వలు ఉన్నాయి" అని మంత్రులు చెబుతుంటే, మరోవైపు సహకార సంఘాల వద్ద రైతులు రోజంతా క్యూల్లో నిలబడి చివరకు "ఈరోజు లేదు - రేపు రండి" అనే సమాధానంతో రైతులు వెనుదిరుగుతున్నారని తెలిపారు.కొన్ని చోట్ల రాజకీయ సిఫారసులతోనే యూరియా దక్కుతోందన్న ఆరోపణలు ఉన్నాయని, పంపిణీ వ్యవస్థలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని అన్నారు. యూరియా బుకింగ్ యాప్‌లు రైతులకు ఉపయోగం లేకుండా "ఆడలేక మధ్యలో డన్నట్లు" పరిస్థితి సృష్టిస్తున్నాయని విమర్శించారు.ప్రభుత్వం వెంటనే యూరియా కొరతను తొలగించి, వ్యవసాయ అధికారులు, గ్రామపంచాయతీల ద్వారా నేరుగా న్యాయమైన పంపిణీ చేపట్టకపోతే రైతాంగం ఉద్యమాలకు సిద్ధమవుతుందని తెలిపారు.






## ములకలపల్లిలో అక్రమ ఇసుక నిల్వలపై రెవెన్యూ అధికారుల మెరుపు దాడి ..

### 6 ట్రాక్టర్ల ఇసుక సీజ్

*ములకలపల్లి, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):*

మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకపై రెవెన్యూ అధికారులు ఆదివారం కొరడా ఝులిపించారు. వాగు అంచున ఎటువంటి అనుమతులు లేకుండా భారీగా ఇసుక నిల్వలు ఉన్నట్లు అందిన పక్కా సమాచారంతో, తహశీల్దార్ బి. భగవాన్ రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్.ఐ) భద్రు తన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు



చేపట్టారు. అనుమతులు లేని నిల్వలు గుర్తింపు ఈ తనిఖీల్లో భాగంగా సీతారాంపురం వాగు పరివాహక ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన సుమారు 06 ట్రాక్టర్ల ఇసుకను అధికారులు గుర్తించి తక్షణమే సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న ఇసుకను ట్రాక్టర్ల సహాయంతో స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భద్రు మాట్లాడుతూ.. ప్రభుత్వ సంపదను అక్రమంగా తరలించినా, నిల్వ చేసినా సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ అక్రమ ఇసుక దందాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు, సంబంధిత వ్యక్తులపై భారీ జరిమానాలు విధిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు

## నేరడలో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

*చింతకాని, డిసెంబర్ 28 (ప్రభాతవార్త):*

మండల పరిధిలో నేరడ గ్రామంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు,సర్పంచ్ దూసరి నేతాజీ తో కలిసి గ్రామంలో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశం స్వాతంత్రం సాధించిన సమయంలో ఆహారం దొరకక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిలో హరిత విప్లవం, శ్వేత విప్లవం ద్వారా పంచవర్ష ప్రణాళికలతో దేశానికి కాదు ప్రపంచానికి ఆహార ధాన్యాలు సరఫరా చేసే




స్థితికి ఎదిగామని అది కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైందని అన్నారు.పేదరిక నిర్మూలన ధ్యేయంగా జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందిస్తే నేడు బిజెపి ప్రభుత్వం దాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నదని అన్నారు. దేశ సంపదను, వనరులను బడా పారిశ్రామికవేత్తలకు ధారాదత్తం చేయడమే కేంద్ర ప్రభుత్వ అతి పెద్ద లక్ష ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు నున్నా వీరయ్య, చెవుల తిరుపతిరావు, లక్ష్మీ ్మపతి, సుబానీ, మేడ భాస్కర్, ఆలీస్యం శివకృష్ణ పాల్గొన్నారు.

# 5.3కేజీల ఎండు గంజాయి పట్టివేత

**భద్రాచలం క్రైం,ప్రభాతవార్త:**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్ , ఏఈఎస్ కే.తిరుపతిల ఆదేశాల మేరకు శనివారం ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ సీహెచ్.శ్రీనివాస్, సిబ్బంది కలిసి ఆర్టీఏ చెక్ పోస్ట్ భద్రాచలం వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంలో అనుమానాస్పదంగా వస్తున్న ఒక కార్ (టీఎస్ 05 యుఏ 8153)ను ఆపి తనిఖీ చేయగా దానిలో 5.3కేజీల ఎండు గంజాయి లభ్యమైంది. ఇట్టి గంజాయిని ఏ1 శిబ్ శంకర్ సర్దార్ ఒడిశా రాష్టంలోని మల్కాన్ గిరి నుండి హైదరాబాద్‌కు తరలిస్తూ పట్టుబడ్డాడు. అనంతరం విచారణ నిమిత్తం ఇట్టి గంజాయి, 1 కార్, 1 సెల్ ఫోన్, ముద్దాయిను భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ బాలు, కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్, వీరబాబు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.






# ఉపాధి హామీ పేరు తొలగింపుపై నిరసన

**బూర్గంపహాడ్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో మహాత్మా గాంధీ పేరు తొలగించడంతో ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మహాత్మా గాంధీ చిత్రపటంతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ పిఏసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఆనాటి దేశ ప్రధాని మన్మోహన్ సింగ్ వ్యవసాయ కూలీలకు వందరోజుల పని కల్పించాలని మంచి ఉద్దేశంతో ప్రారంభించిన పథకాన్ని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరు తొలగించటం సమంజసం కాదని పేర్కొన్నారు. స్వాతంత్రం సాధించి నా జాతిపిత పేరు తొలగించటం బిజెపి నిరంకుశత్వానికి నిదర్శనగా తక్షణమే మహాత్మా గాంధీ పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్, నియోజకవర్గ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజనసతీష్, మాజీ మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి ,చల్లా వెంకట నారాయణ ,భజన ప్రసాద్, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ భద్రం,తదితరులు పాల్గొన్నారు.



# అవుట్‌డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కరపత్రం విడుదల

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**



స్వామి వివేకానంద జయంతి (నేషనల్ యూత్ డే) సందర్భంగా భద్రాచలం పట్టణంలో నిర్వహించనున్న అవుట్‌డోర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కరపత్రాన్ని పట్టణ ప్రముఖులు పాకాల దుర్గా ప్రసాద్ విడుదల చేశారు. ఈ టోర్నమెంట్ 2026 జనవరి 10, 11, 12 తేదీలలో భద్రాచలం పట్టణం, భగవాన్ దాస్ కాలనీలో జరగనుంది. సందర్భంగా పాకాల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ...యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడల వైపు ఆకర్షితులై శారీరక దృఢత్వం, క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు.ఇలాంటి క్రీడా కార్యక్రమాలు యువతను సరైన దిశలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. నిర్వాహకులు మాట్లాడుతూ... వరసగా మూడవ సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ తెలిపిన తేదీలలో ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలను బీబీసీ (భద్రాచలం బ్యాడ్మింటన్ క్లబ్ - అవుట్‌డోర్) మరియు డిపో యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ టోర్నమెంట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాల్గవ విభాగాలతో పాటు మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్, ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ వంటి ప్రత్యేక కేటగిరీల్లో విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతి రూ.12,000, ద్వితీయ బహుమతి రూ.8,000, తృతీయ బహుమతి రూ.5,000, నాల్గవ బహుమతి రూ.3,000గా నిర్ణయించగా, మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ మరియు ఎమర్జింగ్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌కు రూ.1,000 చొప్పున బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. టోర్నమెంట్ ప్రవేశ ఫీజు రూ.800గా నిర్ణయించగా, ఎంట్రీల చివరి తేదీ జనవరి 8గా తెలిపారు.భద్రాచలం మరియు పరిసర ప్రాంతాల బ్యాడ్మింటన్ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు కుంజా సంతోష్, అంబు, పెద్ద నాగ, చిన్న నాగ, తాటి ఉదయ్ (13వ వార్డు మెంబర్), బోళ్ళ కృష్ణ, నారాయణ, డిపో సత్తి, కారం రవితేజ, సవలం వంశీ, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన రామయ్య

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారు శ్రీకృష్ణ అలంకారంలో ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు ఈనెల 20వ తేదీ నుండి పర్ణశాల దేవాలయంలో స్వామి వారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిచ్చారు అధ్యయనోత్సవాల్లో 9వ రోజు శ్రీకృష్ణ అవతారంలో దర్శనమిచ్చిన రామయ్యను పర్ణశాలకు వచ్చిన యాత్రికులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమం సాయంత్రం స్వామివారిని పల్లకిలో పెట్టి తిరువీధి సేవ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఆలయ వేద పండితులు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# పర్ణశాల రామయ్యకు పట్టు వస్త్రాలు సమర్పణ

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీ సీతారామచంద్రస్వామి వారికి దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ దంపతులు ఆదివారం పట్టు వస్త్రాలు సమర్పించారు ఆదివారం శ్రీకృష్ణ అవతారంలో పర్ణశాల రామయ్య భక్తులకు దర్శనమిచ్చారు ఈ సందర్భంగా తహసిల్దార్ దంపతులు ఆలయంలోని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈనెల 20వ తేదీ నుండి పర్ణశాల దేవాలయంలో స్వామి వారు వివిధ అవతారాలలో భక్తులకు దర్శనమిచ్చారు అధ్యయనోత్సవాల్లో చివరి రోజు 9వ రోజు శ్రీకృష్ణ అవతారంలో భక్తులకు స్వామి వారు దర్శనమిచ్చారు 29వ తేదీ సోమవారం సాయంత్రం దేవాలయం ప్రక్కనే ఉన్న గోదావరి నది తీరంలో స్వామివారి తెప్పోత్సవం నిర్వహించనున్నారు ఈనెల 30వ తేదీ ఉదయం స్వామి వారు ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఆలయ వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.



# వైద్య ఖర్చులకు చిన్న అరుణాచల క్షేత్రం వితరణ

**దుమ్ముగూడెం .ప్రభాతవార్త :** మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలం వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి వైద్య చికిత్సలు నిమిత్తం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు సారపాక గ్రామానికి చెందిన వైష్ణవి మిల్క్ యజమాని కుమారుడు మామిడాల సాయి ఇటీవల అయ్యప్ప మాల ధరించి అయ్యప్ప స్వామి దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణంలో త్రివేండ్రం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు అతనికి వైద్య చికిత్సలు చేయించుటకు దాతల సహాయాన్ని అర్జించగా చిన్న అరుణాచల క్షేత్ర వ్యవస్థాపకుడు శివనాగ స్వామి ఆదివారం సారపాక లోని ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి 13 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు గాయపడిన సాయి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో అరుణసేవ గణాలు బాలకృష్ణ చిరంజీవి నూతనాచార్యులు నవీన్ రెడ్డి సారపాక గ్రామస్తుడు పచ్చిపులుసు మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాన రహదారిపైకి కొండచిలువ

**దుమ్ముగూడెం .ప్రభాతవార్త:** మండల పరిధిలోని ములకపాడు గ్రామ వద్ద ప్రధాన రహదారిపైకి ఆదివారం సాయంత్రం కొండచిలువ వచ్చింది సమీప ముల్లపొదల నుండి రహదారిపైకి వచ్చిన కొండచిలువను చూసి ప్రధాన రహదారిపై వెళ్లే ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు వాహనాల రాకపోకలకు తిరిగి ఆ కొండచిలువ రహదారి పక్కనే ఉన్న ముళ్లపొదల్లోకి వెళ్ళింది.



# తండ్రికి తలకొరివి పెట్టిన తనయా

**చర్ల,డిసెంబర్28,( ప్రభాతవార్త ):**



మన సాంప్రదాయ పద్ధతి ప్రకారం తండ్రి మరణించిన వేళ తలకొరివి పెట్టే సనాతన దర్మం ప్రకారం మన ఆచారం..అయితే చర్ల మండల కేంద్రంలో ఆదివారం ఓ సంఘటన జరిగింది. రైసుపేట గ్రామానికి చెందిన పూనెం లక్ష్మీనారాయణ లక్ష్మీకుమారి దంపతులకు భాగ్యలక్ష్మీ ఉషారాణి ఇద్దరు కుమార్తెలు కాగా పెద్ద కుమార్తె కులాంతర వివాహం చేసుకుంది.ఆమెకు సైతం ఇద్దరూ కుమార్తెలే అయితే ఇటీవల తండ్రి లక్ష్మీ ్మనారాయణ అనారోగ్య సమస్యలతో భాదపడుతూ భద్రాచలం ప్రభుత్వ చికిత్స పొందతూ మరణించారు.స్వగ్రామంలో ఆదివారం అంత్యక్రియలు నిర్వహించే సమాయానికి ఆయనకు తలకొరివి పెట్టేందుకు వారసులు లేకపోవడంతో తండ్రికి పెద్ద కుమార్తె భాగ్యలక్ష్మీ దహన సంస్కారాలు నిర్వహించింది.ఇటువంటి సంఘటనలు అరుదుగా చూస్తున్నా గ్రామీన ప్రాంతంలో జరగడం విశేషం.

## మాలమహానాడు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

**మణుగూరు,ప్రభాతవార్త, డిసెంబర్ 28:**
మణుగూరు మాలమహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మాల మహానాడు కార్యాలయంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల నుండి విజయం సాధించిన మాల కులంకు చెందిన నూతన ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాలమహానాడు నాయకులు, వక్తలు మాట్లాడుతూ మాలలు అన్నీ రంగాల్లో రాణించినట్లే రాజకీయ రంగంలో కూడా రానించాలని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల్లో భాగమైన రాజ్యాధికారం ను సాధించాలని పలువురు అన్నారు. తొలుత మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో నాయకులు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అధ్యక్షులు మద్దెల భద్రయ్య అధక్ష్య వహించగా, ముఖ్య అతిధిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పప్పుల జాన్ హాజరయ్యారు. సభాధ్యక్షులు గా బూర్గుల కరుణాకర్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి



భద్రయ్య, సీ పీఐ, టిడిపి జిల్లా నాయకులు జంగం మోహన్ రావు, దొడ్డి కృష్ణ, మణుగూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పిండిగ వెంకట్, మణుగూరు మండల మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు వేర్పుల నరేష్, బూర్గుల సతీష్, బూర్గుల శేఖర్, బూర్గల సురేష్,మయ్యా శ్రీనివాసరావు, కిరణ్, బూర్గుల సంజీవ రావు,వేర్పుల కవిత, వేర్పుల శంకర్, పప్పుల ప్రసాద్, కరకపల్లి తిమోతి,వేమూరి రవి, తోట ప్రసాద్, నీలం పార్వతి, గార బుచ్చిరాములు, దామల్ల దయాకర్, బేతమళ్ళ సుందర్, బూర్గుల ఉప్పలయ్య, వేర్పుల నర్సయ్య, కె.సరిత, బి.ప్రవళిక డి.సురేష్. ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో కాంగ్రెస్ పార్టీ ధర్నా

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్28 :**
మహాత్మా గాంధీజీ పేరు మీద అమలులో ఉన్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరును మార్చటాన్ని తీవ్రంగా ఖండిస్తూ మణుగూరు మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో నిరసన ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని ప్రధానరహదారి పై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంకు ఉన్న మహాత్మా గాంధీ పేరును మార్చడం పట్ల తీవ్రంగా ఖండిస్తూ ఏఐసీసీ, టీపీసీసీ, డీసీసీ పిలుపు లో భాగంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా మహాత్మా గాంధీజీ పేరు మీద అమలులో ఉన్న గాంధీ ఉపాధి హామీ పథకం పేరును మార్చి దేశ ప్రజలను వంచించేందుకు ప్రయత్నిస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీజీ ఆశయాలను, రాజ్యాంగ విలువలను కాలరాస్తూ పేదలు, కూలీలు, గ్రామీణ ప్రజల హక్కులను



హరించాలనే ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ధర్నా చేపట్టినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బోనగిరి శివ సైదులు , పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు, పి సుధాకర్ రెడ్డి , సామ శ్రీనివాస్ రెడ్డి , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, సురేష్, రాజేష్ , మానస మంగతాయి, జీవరత్నం, చింతల కృష్ణ, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా రజక ఆత్మీయ సమ్మేళన..

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 28:**
మణుగూరు మండలం లోని తోగ్గుడెం శ్రీ సమ్మక్క,సారక్క ఆలయం వద్ద మణుగూరు మండల రజక కుటుంబాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి సుమారు పన్నెండు వందల మంది రజకులు హాజరుకాగా తొలుత పీ వీ కాలనీ క్రాస్ రోడ్ వద్దనున్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భద్రాచలం ఎం.వి.ఐ సంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ రజకులు అన్ని రంగాల్లో రాణించాలని..ప్రతీ ఏడాది ఒకసారి రజకులు అంతా ఒకచోట చేరి కష్ట,సుఖాలను పంచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మిమిక్రి,, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో చిటికెన భాస్కర్ రావు, ,పున్నం భిక్షపతి, వల్లంకొండ అప్పయ్య ,పున్నం ఉమామహేశ్వరరావు, ముజాకర్,పొనగంటి కృష్ణ,రాపర్తి శ్రీ హరి, అక్కినేపల్లి సత్యనారాయణ,సట్టు యాకయ్య,పొన్నా కనకయ్య,కుమ్మరికుంట్ల




సుధాకర్, ఆర్.రామ్మూర్తి, ఖంభంపాటి శ్రీనివాసరావు, చామంచుల శ్రీను,ఘంటసాల శ్రీను,నిమ్మల భాస్కర్,గంగాధర్,యాదగిరి,కుమ్మరికుంట్ల వెంకట సోములు తదితరులు పాల్గొన్నారు.

### - మండల కమిటీ ఎన్నిక...

రజక సంఘం మణుగూరు మండల అధ్యక్షులుగా పున్నం ఉమామహేశ్వరరావు, కార్యదర్శిగా తనకం ముజాకర్,కోశాధికారిగా వల్లంకొండ అప్పయ్య, ఉపాధ్యక్షులుగా కుమ్మరికుంట్ల సుధాకర్ లతో పాటు..ఇస్త్రీ షాపుల మండల కమిటీ అధ్యక్షులుగా ఘంటసాల శ్రీను,కార్యదర్శిగా ఆరెల్లి సంపత్,కోశాధికారిగా వరిపెల్లి మల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఉపాధికి తూట్లు పొడుస్తున్న కేంద్ర మోడీ ప్రభుత్వం...

### - కొత్తగూడెంలో నిరసన ప్రదర్శన మానవహారం

**కొత్తగూడెం, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ చట్టంలో మార్పులు చేసి జాతిపిత గాంధీ పేరును తొలగించి పేదల కడుపు కొట్టాలని కేంద్రంలో బిజెపి సారథ్యంలోని మోడీ ప్రభుత్వం చేస్తున్న కుయుక్తులను నిరసిస్తూ ... కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం త్రీ టైమ్స్ సెంటర్లో నిరసన ప్రదర్శన మానవహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ, ఆళ్ళ మురళి,నాగ సీతారాములు, జేబీ బాలసౌరి, ఏనుగుల అర్జున్ రావు, చీకటి కార్తీక్, పౌలు తదితరులు మాట్లాడుతూ దేశంలో రెక్కాడితే గాని డొక్కాడని గ్రామీణ పేదల కడుపు నింపడం కోసం ఆనాడు కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని చెప్పారు. ఈనాడు అధికారులు ఉన్న బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం మోడీ సర్కార్ మహాత్మా గాంధీ పేరును తొలగించి గాంధీ పేరు దేశంలో ఎక్కడా లేకుండా చేయాలనే



కుట్రతో చట్టంలో మార్పులు చేసి ఉపాధి చట్టాన్ని తుంగలో తొక్కడానికి కుట్రలు చేయటం కోట్లాదిమంది గ్రామీణ పేదల కడుపులు కొట్టడమే అని తీవ్రంగా విమర్శించారు. తక్షణం ఈ నిర్ణయాన్ని ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక కార్యక్రమాలను ఆపాలని తిరిగి యధావిధిగా జాతిపిత మహాత్మా గాంధీ పేరుతో గ్రామీణ ఉపాధి చట్టం ఎన్ఆర్ఈజీఎస్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి లక్షలాది మంది పేదల కడుపు నింపాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే దేశవ్యాపిత ప్రజా ఉద్యమాలకు కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుడుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల,పట్టణ నాయకులు సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై శ్రీనివాస్ రెడ్డి, చింతలపూడి రాజశేఖర్, రావి రాంబాబు, మేరెడ్డి జనార్దన్ రెడ్డి బాల పాసి,పరమేష్ యాదవ్ పాల సత్యనారాయణ రెడ్డి, తలుగు అనిల్, ఆకుల సుధాకర్ సుందర్లాల్ కోరి,రాజేష్, జానీ పాషా, మాధవ్,రాజేష్ మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకులు గడిపల్లి కవిత, రాజ్యలక్ష్మి ృ, వాణి రెడ్డి,జోగు రమాదేవి మరియు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కస్తూరి లింగయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### - ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 28:**



మండల పరిధిలోని గడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి లింగయ్య గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదివారం కస్తూరి లింగయ్య నివాసానికి చేరుకొని పార్ధివాదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చరు. కస్తూరి లింగయ్య పార్టీకి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. జానంపేట గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రవీందర్ తల్లి శెట్టి రమాదేవి అనారోగ్య కారణంతో మృతి చెందాగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం కలిసి పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడిశాల రామనాథం, సర్పంచ్ పూణెం ఉమ మహేశ్వరి, ఉపసర్పంచ్ దాట్ల రాజేష్, మాజీ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరం వెంకటేశ్వరరావు, గంగిరెడ్డి వెంకట్ రెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండలంలోని పలువురు సర్పంచులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా బీసీ సంఘం ఆధ్వర్యంలో మహంకాళికి ఘన సన్మానం

### - జిల్లా ఉపసర్పంచుల అధ్యక్షునిగా ఎన్నికపై హర్షం

**బూర్గంపహాడ్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా మహంకాళి రామారావు నియామకంపై పినపాక నియోజకవర్గ బీసీ సంఘం నాయకులు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచుల సంఘం అధ్యక్షులు లావడ్య రాములు నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా బీసీ వర్గ ముద్దుబిడ్డ ఇరవెండి గ్రామ పంచాయతీకి చెందిన మహంకాళి రామారావును అధికారికంగా ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బీసీ సంఘం అభివృద్ధి కొరకు అహర్నిశలు పాటుపడే వ్యక్తిత్వం ఉన్న రామారావు జిల్లా ఉప సర్పంచుల సంగం అధ్యక్షులుగా నియమితులు కావడం సంతోషంగా ఉందన్నారు. ఇకపై రాజకీయ రంగంలో పదోన్నతులు సాధించి బిసి వర్గ అభివృద్ధికి తోడ్పడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఉప సర్పంచుల బలోపేతం చేయడంతో పాటు బీసీ వర్గ అభివృద్ధికి తోడ్పడాలని కార్యాచరణ అమలులో క్రియాశీలకంగా పని చేయాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ఉపాధ్యక్షుడు మెండే చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజ్జంకి కనకచారి, నియోజకవర్గ అధ్యక్షులు నిదానపల్లి బాలకృష్ణ, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు వారాల వేణు,బూర్గంపహాడ్ మండల బీసీ సంఘం అధ్యక్షులు దాసరి సాంబ, ఉపాధ్యక్షులు చిప్పా రాజు, మండల కార్యదర్శి మండల కార్యదర్శి నరసింహారావు, వట్టికొట రామకృష్ణ,విద్యార్థి సంఘం నాయకులు జక్కుల సందీప్, గోపి తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి 5000 ఆర్థిక చేయూత

**- కొత్తతండా.జీ. పంచాయతీ సర్పంచ్ తారాచంద్**

**టేకులపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం కొత్తతండా జీ గ్రామ పంచాయతీ మాలోత్ సర్పంచ్ తారాచంద్ ఎన్నికలకు ముందు, ఇచ్చిన మాట ప్రకారం మృతుని కుటుంబానికి పెద్దకర్మ రోజున 5000 ఆర్థిక సాయం అందించారు. మంగ్యతండాకు చెందిన మాలోత్ మంగ్య అనారోగ్య కారణాలతో ఈ నెల 18వ తేదీన మృతి చెందారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేసి, మాట నిలబెట్టుకున్న సర్పంచ్ మాలోత్ తారాచంద్ సేవాభావాన్ని



గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ఎజెండా : జెబి శౌరి

**- ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు**

**కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :**

జాతిపిత మహాత్మా గాంధీ నేతృత్వంలో ఎన్నో ఉద్యమాలకు పురుడు పోసి, దేశ స్వాతంత్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని టిపిసిసి సభ్యులు, ఎస్సీ సెల్ కన్వీనర్ జెబి శౌరి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు గౌస్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జెబి శౌరి ముందుగా పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలందరికి కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత దేశ ప్రజలకు అండగా 140 ఏళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని, గాంధీ నేతృత్వంలో స్వంతంత్ర ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ అనేక కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ భారత ప్రధానులుగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, గ్రామాలలోని ప్రతి పేద ఇంటికి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మాత్రమే అందాయన్నారు. పది సంవత్సరాల బీజేపీ పాలనలో దేశంలో కులాలు, మతాల ప్రాతిపదికన పాలన సాగిస్తుందన్నారు. పేద ప్రజల ఉపాధి కోసం ప్రారంభించిన పథకాలకు మహాత్మా గాంధీ పేరును బిజెపి ప్రభుత్వం తొలగిస్తుందని పేరు తొలగించినంత మాత్రాన ప్రజల నుంచి గాంధీ ని దూరం చేయలేరని



స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ దేశంలోని పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, ప్రపంచంలో భారత దేశాన్ని అగ్రగామిగా నిలిపిన పార్టీ కాంగ్రెస్ పార్టీయేనన్నారు. నాలుగు కోట్ల ప్రజల కోరిక మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని, ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగిన వారికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. దేశంలో గరీబీ హటావో, బ్యాంకుల జాతీయకరణ, ఉపాధి హామీ పథకం వంటి అనేక పథకాలు అమలు చేసిందన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ నేత రాహుల్ గాంధీ సూచనలు, సలహాలతో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేత్రుత్వంలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, కాంగ్రెస్ పార్టీ జెండా పేద ప్రజలకు అండగా ఉండి పేదల అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ చైర్మన్ అల్లాడి నరసింహారావు, ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండి కరీం, కొత్తగూడెం పట్టణ మైనార్టీ అధ్యక్షుడు కాజా బాక్స్, మాజీ ఎంపీటీసీ కసనబోయిన భద్రం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, నిసార్, బిక్షపతి, కరీం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బీరెల్లి భద్రం, ఎన్ఎస్యూఐ నాయకులు శ్రీధర్, జీవన్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు నేరుగా కేంద్రం నిధులు..

**- కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, డిసెంబర్ 28:** జనాభా దామాషా ప్రకారం కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులను విడుదల చేస్తుందని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ అన్నారు. కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ లైవ్ కార్యక్రమాన్ని ఆదివారం రైతులకు చూపించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 15వ ఆర్థిక కమిషన్ ప్రకారం కేంద్ర ప్రభుత్వం మార్చి 31 తర్వాత 3 వేల కోట్ల రూపాయల విధులను రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీల ఖాతాల్లోకి నేరుగా జమ చేయనున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలకు విడుదల అయ్యే నిధుల్లో అధిక శాతం వాటా కేంద్రానిదేనని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తొలగించిందని చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వికసత్ భారత్ జీ రామ్ జీ అని పేరు మార్చడం జరిగిందని అన్నారు. మహాత్మా గాంధీ



ఆశయాలకు అనుగుణంగానే వికసత్ భారత్ జి రామ్ జి అని ఉపాధిహామీ పథకానికి కొత్తగా పేరు పెట్టడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్, వామపక్ష పార్టీలు ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేశారని దుష్ప్రచారం చేస్తున్నారని, అయినా వారి మాటలను ప్రజలు విశ్వసించడం లేదని అన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నాయకులు నున్న రమేష్, తెల్లం నరసింహారావు, నిమ్మటూరి రామారావు, సిరిపురపు గోపాలరావు, పురేటి శ్రీను, నారా వెంకట్, నర్వనేని కృష్ణ, వెంకటేశ్వర్లు, వందనపు సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

**- టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జోగరాంబాబు**

**ఆళ్లపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త:**

టిపిటిఎఫ్ జిల్లా కార్యవర్గ ఎన్నికలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా జోగరాంబాబును ఎన్నుకోవడంతో మండలంలో ఉన్న అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బానోతు బోజ్యా, ఈసం ముత్తయ్య మండల కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పాల్వంచలో ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన టిపిటిఎఫ్ జిల్లా కార్యవర్గ ఎన్నికలో భాగంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జోగ రాంబాబును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం హర్షనీయమని వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఎప్పుడు ఉపాధ్యాయుల మధ్యలో ఉంటూ ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తూ ముందుకు వెళ్తున్నారని వారన్నారు. ఈ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్న ఈ బాధ్యతలు మరింత శక్తినిస్తాయని జిల్లా వ్యాప్తంగా ఒక ముళ్ళ కిరీటం లాంటిదని ఒకపక్క విద్యార్థులకు విద్య నేర్పుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అనేక పోరాటాలలో ముందంజ ఉంటూ నాయకత్వం వహించాల్సిన బాధ్యత చాలా ఇబ్బందిగా గానే ఉంటుందని ఇది వారికే సాధ్యమని దిశ నిర్దేశికంగా ఉండి పనిచేసే శక్తి వారికి ఉన్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. టి పి టి ఎఫ్ బలోపేతానికి అందరం కలిసికట్టుగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులందరు కూడా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్షి ్మ నారాయణ, కుమార్ రాజా రామకృష్ణ నాగమణి రామయ్య నెహ్రూ బద్రు రవి బిక్షమయ్య లాలయ్య వసంతరావు బావ్ సింగ్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రికి కాలినడకన...

**పాల్వంచ టౌన్, ప్రభాతవార్త:**



శ్రీరాముడిపై తమకు ఉన్న భక్తిని చాటుతూ కాలి నడకన బయల్దేరారు భక్తులు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన భక్తులు ఆ శ్రీరాముడి చెంతకు కాలినడకన వెళ్తూ పాల్వంచ శ్రీనివాసగిరి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో సేద తీర్చుకొని తిరిగి భద్రాచలం వెళ్లారు.




## బీజేపీ నిరంకుశపాలనను ఎండగట్టాలి...

**- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**- పాల్వంచలో పెద్ద ఎత్తున నిరసన చేపట్టిన కాంగ్రెస్ శ్రేణులు**

**పాల్వంచ టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :**



గ్రామీణ పేదల కోసం 2006 లో ఆనాటి కాంగ్రెస్ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించి బీజేపీ ప్రభుత్వం ఆ మహనీయున్నిఅవమాన పరిచిందని, దీనికి ప్రతిగా పథకం పేరులో మహాత్మా గాంధీ పేరును మరల చేర్చాలని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని నిరసిస్తూ పీసీసీ, డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల ఆదేశాలతో పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్వాల నాయకత్వంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని, పాల్వంచ మెయిన్ మార్కెట్ లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. మహాత్మా గాంధీ అమర్ రహే, కాంగ్రెస్ పార్టీ జిందాబాద్, బీజేపీ, మోడీ, అమిత్ షా డౌన్ డౌన్, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద ప్రజల బ్రతుకు తెరువు కోసం 20 సంవత్సరాల కిందట సోనియా, మన్మోహన్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరానికి 100 రోజులు పని అందేలా.. మహాత్మా గాంధీ పేరుతో పథకం ప్రవేశపెట్టిందన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికార మదంతో మహాత్మా గాంధీ పేరును తొలగించి యావత్ భారత ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. తొలగించిన గాంధీ పేరును తిరిగి చేర్చి, పథకాన్ని కొనసాగించాలనీ, లేనిపక్షంలో బీజేపీ ప్రభుత్వానికి దేశ ప్రజలు తగురీతిలో గుణపాఠం చెబుతారని కొత్వాల హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా ఐఎన్టీయూసి అధ్యక్షులు జలీల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, సాదం రామకృష్ణ, బద్ది కిషోర్, ఎస్వీఆర్కే ఆచార్యులు, వై. వెంకటేశ్వర్లు, చింతా నాగరాజు, కాపర్తి వెంకటాచారి, కనగాల నారాయణ రావు, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, పెండ్యాల కృష్ణమూర్తి, బ్యాంకు చారీ, డిష్ నాగేశ్వరరావు, వుండేటి శాంతివర్ధన్, చాంద్ పాషా, సందు ప్రభాకర్, జమ్మల శేఖర్, కట్టా సోమయ్య, గంధం నర్సింహారావు, బొశెట్టి సాంబయ్య, పులి సత్యనారాయణ, యమ్మన మల్లిఖార్జున్, కొత్తపల్లి రవి, శనగ రామచినదెర్, తదితరులు పాల్గొన్నారు.



# రేపటి నుండి ఫర్టిలైజర్ బుకింగ్ యాప్

**- పసునూరి వినయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి**



**బోనకల్, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజన్లో యూరియా కొనుగోలు చేయుటకు వ్యవసాయ శాఖ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ అమలులోకి తీసుకువచ్చింది .గత వాన కాలంలో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ యాప్ ను అమలులోకి తీసుకురావడం జరిగింది .రైతులు ఈ యాప్ ద్వారా జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియాను వారి యొక్క పంటను బట్టి వారికున్న విస్తీర్ణాన్ని బట్టి జిల్లాలో ఏ డీలర్ అయినా ఏ సొసైటీలో అయినా అందుబాటులో ఉన్న యూరియాను బుక్ చేసుకోవడం జరుగుతుంది .ఒకసారి బుక్ చేసుకున్న తర్వాత 24 గంటల లోపు ఆ రైతు బుక్ చేసుకున్న డీలర్ దగ్గరికి వెళ్లి కొనుగోలు చేయవచ్చు .ఏదైనా పరిస్థితులలో 24 గంటల లోపు యూరియాను తీసుకోనట్లయితే ఆ యొక్క బుకింగ్ రద్దు అవుతుంది మళ్లీ రైతులు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది .ఇందులో పట్టాదారులు, పట్టా పుస్తకాలు లేని వాళ్ళు మరియు కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే వెసులుబాటు ఉంది. కౌలు దారులు అయితే వాళ్ళు ఎవరి దగ్గర అయితే కౌలుకు తీసుకున్నారు వారి యొక్క పట్టాదారు పాస్ బుక్ నెంబరు ద్వారా బుక్ చేసుకోవచ్చు .అయితే ఆ పట్టాదారు ఓటీపీ చెప్పాల్సి ఉంటుంది .ఈ యొక్క యాప్ ను రైతులకు అలవాటు చేయటానికి మరియు అవగాహన కల్పించడానికి ప్రతి ఔట్లెట్ దగ్గర వ్యవసాయ శాఖ ద్వారా ఒక వ్యక్తిని నియమించడం జరుగుతుంది లేదా సంబంధిత ఏఈ ఓ రైతులకు సహాయం చేయడం జరుగుతుంది .కాబట్టి రైతులందరూ కూడా ఈ యొక్క యాప్ ను వినియోగించుకొని యూరియాను కొనుగోలు చేయవచ్చు అన్నారు.

# పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం

**మధిర డిసెంబర్ 28 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం మధిర నియోజకవర్గం కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పాల్గొన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం కేశవ్ భవన్ కు చేరుకున్న ఆయనకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పట్టణ అధ్యక్షుడు మిర్యాల రమణ గుప్తా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో పార్టీ కార్యకర్తల నినాదాలు నడుమ కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఎగుర వేశారు. అనంతరం కేకు కట్ చేసారు. ఈ



కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు సర్పంచులు అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ కమిటీల అధ్యక్షులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**మధిర డిసెంబర్ 28 ప్రభాతవార్త:**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును వీబీజీ రామ్ గా మార్చటంపై నిరసన ర్యాలీ ఆదివారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా కాంగ్రెస్ నాయకులు మహాత్మా గాంధీ చిత్రపటం ఉన్న ఫోటోలను చేతపట్టుకొని మహాత్మా గాంధీ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పై కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుంది అని ఆరోపించారు. ఇది గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీల హక్కులను కాలరాయడమేనని, వారి జీవనోపాధిపై జరుగుతున్న దాడి అని అన్నారు.దాదాపు రెండు దశాబ్దాల క్రితం మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ హయాంలో ఈ చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఇది కోట్లాది గ్రామీణ కుటుంబాలకు, ముఖ్యంగా అణగారిన వర్గాలకు జీవనోపాధి భద్రత కల్పించిన




ఒక విప్లవాత్మక అడుగు అని పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సమయంలో ఈ పథకం పేదలకు జీవనాధారంగా నిలిచిందని తెలిపారు. అయితే, గత 11 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం ఈ పథకాన్ని నీరుగార్చేందుకు అనేక ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. ప్రతిపక్షాలతో సంప్రదింపులు జరపకుండా, ఏకపక్షంగా ఉపాధి హామీ పథకం స్వరూపాన్నే మార్చేశారని, చివరకు మహాత్మా గాంధీ పేరును కూడా తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి, ఎక్కడ, ఎంత పని ఇవ్వాలనే నిర్ణయాలను క్షేత్రస్థాయి వాస్తవాలకు దూరంగా ఢిల్లీ నుంచి తీసుకుంటున్నారని విమర్శించారు.గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తురని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మధిర మండల, కాంగ్రెస్ పార్టి నాయకులు పాల్గొన్నారు.

# తాళ్లపాయ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకి వినతి..

**- త్వరలో నూతన రేషన్ షాపు మంజూరు**

**ములకలపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :**

తాళ్లపాయ పంచాయతీ పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక సర్పంచ్ గడ్డం సుజాతఉదయ్ ఆదివారం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణను ఆయన స్వగృహంలో కలిసి విన్నవించారు.పంచాయతీలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను సర్పంచ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. తాళ్లపాయి పంచాయతీకి నూతన రేషన్ షాపు మంజూరు చేయాలని కోరారు.తాళ్లపాయలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు తక్షణమే విద్యుత్ లైన్ మరియు తాగునీటి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.సర్పంచ్ విన్నపంపై ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సానుకూలంగా స్పందించారు. అక్కడికక్కడే విద్యుత్ శాఖ ఏఈ తో ఫోన్లో మాట్లాడి, జనవరి



నెలలోనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని మరియు పంచాయతీకి కొత్త రేషన్ షాపు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం, ప్రజా సమస్యల పట్ల చొరవ చూపుతున్న సర్పంచ్ గడ్డం సుజాతను, ఉప సర్పంచ్ కొండ్రు అనూషను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ మడకం రమేష్, సోడే సాయి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# విబిగ్రామ్ బిల్లును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నాయకుల నిరసనలు

**అన్నపురెడ్డిపల్లి,డిసెంబర్ 28,ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ అన్నపురెడ్డిపల్లి మండలాధ్యక్షుడు వనమా గాంధీ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలతో కలిసి అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్నిరద్దు చేస్తూ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవికా మిషన్ పేరుతో కొత్త బిల్లును ప్రవేశపెట్టి.పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ఆమోదింపజేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ... అన్నపురెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ముందున్న గాంధీజీ విగ్రహం వద్ద నిరసనలు తెలియజేశారు.ఉపాధి హామీ కూలీల హక్కులను దెబ్బతీసేలా ఉన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ...కేంద్ర ప్రభుత్వ ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఖండన తెలియజేస్తున్నామని.వనమా గాంధీ తెలియజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బానావత్ భీముడు,దోసపాటి రాంబాబు,చల్లా పుల్లయ్య,యాదాల వెంకటేశ్వర్లు,దోసపాటి శంకరరావు,గోళ్ళ పుల్లావు,పసుమర్తి ప్రభాకర్ రావు,కొత్తగొల్ల సీతయ్య,కేశెట్టి ముక్తేశ్వరరావు,దారా ప్రదీప్ కృష్ణ,కొత్త గొల్ల మహేష్,కొత్తగూడ సీతయ్య,పెంకె వెంకటేశ్వర్లు,కంచర్ల రాఘవ,చిట్లూరి రవి,వేముల రాకేష్,మడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# జనవరి 18న జరిగే సిపిఐ భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల**

**బోనకల్, ప్రభాతవార్త :**



భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా ఖమ్మం లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు మొత్తం కదిలి వచ్చి జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. కలకోటలో ఎంగల వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన సిపిఐ బోనకల్లు మండల సమితి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ త్యాగాలతో పునీతమైన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అన్నారు. ఖమ్మం జిల్లాలో తొలి తరం కమ్యూనిస్టు నాయకులు బోనకల్ మండలంలోని ప్రారంభమైందన్నారు. ఈ మండలానికి చెందిన రావెళ్ల జానకి రామయ్య, పారుపల్లి రామయ్య లు వరంగల్ లో జరిగిన తొలి పార్టీ క్లాసులకు హాజరై ఎర్రజెండాను ఈ ప్రాంతానికి తీసుకువచ్చారన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఈ ప్రాంతం కీలక పాత్రను పోషించిందన్నారు. ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాలతో ఈ పార్టీని నిలబెట్టారన్న చరిత్రను ప్రస్తుత యువతకు తెలియచెప్పాలన్నారు. పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు దేశం నలుమూలల నుండి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అభిమానులు రానున్నారని వారికి ఆతిథ్యం పలికే మన జిల్లా నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా కార్యకర్తలు చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతి కార్యకర్త వారింట్లో జరిగే పండుగలా భావించి బంధుమిత్రులను బహిరంగ సభకు ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, బెజవాడ రవిబాబు, బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు , సహాయ కార్యదర్శి బురి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు, ఏలూరి రమేష్, పారుపల్లి నరసింహారావు ,ఏలూరి పూర్ణచంద్రరావు, ఆళ్లపాడు, కలకోట, మోటమర్రి, గ్రామ శాఖ కార్యదర్శులు బెజవాడ నరేష్, వెంగళ రమేష్, వంగాల కృష్ణ, మండల నాయకులు వల్లెబోయిన వీరభద్రం, కొంగర భాస్కరరావు, యువజన నాయకులు వంగాల గోపి, వంగాల అంజి, మహిళా నాయకురాళ్ళు కలకోట మాజీ ఎంపీటీసీ మాతంగి సామ్రాజ్యం, మంద వెంకట్ రావమ్మ, యంగల కృష్ణవేణి, కొంగర శిరీష, మాతంగి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు ప్రారంభమైన రోడ్డు విస్తరణ పనులు

**అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 28:** అశ్వాపురం మండల కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో ప్రధాన రహదారికి రెండు ప్రక్కలా డ్రైనేజీ,ప్రధాన రహదారి విస్తరణ,సెంట్రల్ లైటింగ్ కు నిధులు మంజూరు అయినాయి. దీనిలో డ్రైనేజీ నిర్మాణం ఒక్కటే పూర్తికాగా రోడ్డు విస్తరణ పనులు,సెంట్రల్ లైటింగ్ పనులు అసంపూర్తిగా మిగిలిపోయినాయి.రోడ్డు విస్తరణ కోసం రహదారి ని తవ్వి వదిలేశారు.కాంట్రాక్టర్ నిరక్ష్యం వలన పనులు మొదలు పెట్టకపోవటంతో వాహనాల రద్దీ తో వస్తున్న దుమ్ము ధూళితో ప్రజలు ,వ్యాపారస్తులు చాలా కాలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయంపై ప్రతిపక్ష పార్టీ లు,వ్యాపారస్తులు నిరసనలు చేసిన సందర్భం లేకపోలేదు.ఎట్టకేలకు స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలతో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమైనాయి.



# రతన్ టాటా సేవలు అజరామరం... : కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

**- టాటా ఏఐఏ ఆధ్వర్యంలో ఘనంగా రతన్ టాటా 88వ జయంతి**

**- రక్తదానం చేసిన 50 మంది ప్రతినిధులు**

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:









భారత పారిశ్రామిక దిగ్గజం, మానవతావాది రతన్ టాటా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ కొనియాడారు. ఆదివారం కొత్తగూడెంలోని టాటా ఏఐఏ బ్రాంచ్ కార్యాలయంలో నిర్వహించిన రతన్ టాటా 88వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రతన్ టాటా వంటి మహోన్నత వ్యక్తి భారతదేశంలో జన్మించడం మనందరి అదృష్టమని పేర్కొన్నారు. వ్యాపారంలో లాభాల కంటే విలువలకే పెద్దపీట వేసి, తన సంపాదనలో అధిక భాగాన్ని సమాజ సేవకు వెచ్చించిన ఆయన కోట్లాది మందికి ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. యువత ఆయన అడుగుజాడల్లో నడిచి దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. రతన్ టాటా జయంతిని పురస్కరించుకుని టాటా ఏఐఏ సిబ్బంది మానవత్వాన్ని చాటుకున్నారు. సంస్థకు చెందిన లీడర్లు, అడ్వైసర్లు సుమారు 50 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాతలను డీఎస్పీ అభినందిస్తూ వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

**- జీవిత భీమాపై అవగాహన...**

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. సామాన్యులకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా టాటా ఏఐఏ పనిచేస్తుందని తెలిపారు. జీవిత భీమాపై ఎలాంటి సలహాలు లేదా సందేహాలు ఉన్నా 9848919129 నంబరును సంప్రదించవచ్చని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టాటా ఏఐఏ బ్రాంచ్ మేనేజర్ జక్కుల సతీష్, బామ్ రాహుల్ వెంకటేష్, లీడర్లు నాగేంద్రరెడ్డి, నవీన్ రెడ్డి, నాగలక్ష్మి ్ర, అనిల్, శివలీల, ఆనంద్, దివ్య, సునీత, కృష్ణ, వంశీ, ప్రసాద్ పాల్గొన్నారు.

## సత్తా చాటిన క్రీడా దంపతులు...

**- మాస్టర్ అథ్లెటిక్స్‌లో డీఎఫ్ఓ దంపతుల ప్రతిభ..**

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:







కరీంనగర్ లో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో శని, ఆదివారం జరిగిన 12వ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర చాంపియన్‌షిప్-2025 లో క్రీడా దంపతులు ప్రతిభ చాటారు. కొత్తగూడెం జిల్లా తరుపున పాల్గొని ప్రతిభను కనపర్చారు. కొత్తగూడెం డివిజనల్ అటవీ అధికారిగా పని చేస్తున్న యు. కోటీశ్వరరావు, ఆయన సతీమణి ఉష దంపతులు పాల్గొన్నారు. మహిళల విభాగంలో ఉష 10 వేల మీటర్ల పరుగు పందెంలో 2 వ స్థానంతో సిల్వర్ మెడల్, 5 కిలోమీటర్ల పరుగు పందెంలో 2 వ స్థానంతో సిల్వర్ మెడల్ సాధించారు. అదే విదంగా డీఎఫ్ఓ యు. కోటీశ్వరరావు 10 వేల మీటర్ల పురుషుల విభాగం పరుగు పందెంలో 2 వ స్థానంతో సిల్వర్ మెడల్ ను సాధించారు. అందరికి స్పూర్తిగా నిలిచిన ఈ జంటకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పటేల్, ప్రత్యేకంగా అభినందించారు.

## కొట్టి కుటుంబాన్ని పరామర్శించిన వనమా రాఘవేంద్రరావు

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:



లక్ష్మీదేవిపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు తల్లి కొట్టి తారమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు వనమా రాఘవేంద్రరావు మాట్లాడుతూ... తారమ్మ మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారి నాగేశ్వరరావు, కనగాల బాలకృష్ణ, వై.ఆర్. నాయుడు, దొడ్ల సురేష్, పత్తిపాటి శ్రీనివాసరావు, మైనార్టీ విభాగం అధ్యక్షులు ఇగ్బాల్ పాషా, మాజీ సర్పంచులు కోరమ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గ చిత్రం పోస్టర్ ఆవిష్కరణ

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త: గాంధీ తాత చెట్టు, మల్లేశం, వరల్డ్ ఫేమస్ లవర్, రాజు యాదవ్ తదితర చిత్రాల్లో నటించిన ప్రముఖ సినీ నటుడు ఆనందచక్రపాణి చేతుల మీదగా దుర్గా కేరాఫ్ పుట్టపాక చిత్ర పోస్టర్ను ఆదివారం ఆవిష్కరించారు. కొత్తగూడెంలో జరిగిన కార్యక్రమం ఈ సందర్భంగా ఆనంద్ చక్రపాణి మాట్లాడుతూ... దర్శకుడు, కథానాయకుడు బొమ్మ హరిప్రసాద్ ఈ చిత్రాన్ని అద్భుతంగా రచించారని తెలిపారు. ఈ చిత్రం ఘనవిజయం సాధించాలని ఇలాంటి చిత్రాలు మరెన్నో తీయాలని మంచి దర్శకుడిగా నటుడుగా గుర్తింపు రావాలని కోరుకున్నారు.




## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

టేకులపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త: టేకులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయాయంలో 141వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, మండల అధ్యక్షులు దేవా నాయక్ పార్టీ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.







**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా భీమనబోయిన రాంబాబు..

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:




గరీబుపేట నూతన కమిటీ ఆటో యూనియన్ అధ్యక్షులుగా భీమనబోయిన రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిదంగా వైస్ ప్రెసిడెంట్ గా బీర్ల వీరభద్రం, గౌరవ అధ్యక్షులు మోడుపే సీతారాములు, ఇందులో ఉన్నటువంటి ముఖ్యులు ఉన్న లక్ష ్మయ్య, బత్తుల శ్రీనివాస్, ఏ నరేష్, మడిగడి సైదులు, నర్సి ంగ్ రాజు, వేముల రాము, ఇనకుర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ కమిటీలో ఉన్న వ్యక్తులు ఎటువంటి స్వలాభాల కోసం కాకుండా మరి ఏఐటియూసి అనుబంధ సంస్థ సంస్థకు మంచి పేరు తీసుకొచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేస్తామని, మేము అందరం ఒకటే ఒకే మాటగా ఒకే బాటగా నడుస్తామని దైవసాక్షి గా ప్రమాణం చేసారు.

## బడుగు, బలహీనవర్గాలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలే శరణ్యం

**- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:

పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు 140 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలే శరణ్యం అని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పాల్వంచలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో కొత్వాల నాయకత్వంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మార్కెట్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కొత్వాల కాంగ్రెస్ పతాకాన్ని ఎగురవేశారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన పార్టీ కాంగ్రెస్ అనీ, పేద ప్రజలకు అండగా నిలిచి, దేశ అభివృద్ధికి పునాదులు వేసింది కాంగ్రెస్ పార్టీ అనీ అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీని ప్రధానిగా చేసేవరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించవద్దని కొత్వాల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా ఐఎన్టీయూసి అధ్యక్షులు శీతి జలీల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, సాదం రామకృష్ణ, బద్ది కిషోర్, ఆచార్యులు, వై . వెంకటేశ్వర్లు , చింతా నాగరాజు, కాపర్తి వెంకటాచారి, కనగాల నారాయణ రావు, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, పెండ్యాల కృష్ణమూర్తి, బ్యాంకు చారీ, డిష్ నాగేశ్వరరావు, వుండేటి శాంతివర్ధన్, చాంద్ పాషా, సందు ప్రభాకర్, జమ్మల శేఖర్, కట్టా సోమయ్య, గంధం నర్సి ంహారావు, బొశెట్టి సాంబయ్య, పులి సత్యనారాయణ, యమ్మన మల్లిఖార్జున్, కొత్తపల్లి రవి, శనగ రామచినదెర్, భూక్యా శంకర్, పాల్గొన్నారు.



## ఎల్ఐజి ఫ్లాట్లపై సందేహాల నివృత్తి

### - నేడు శ్రీరాంనగర్‌కు హౌసింగ్ బోర్డు అధికారులు

ఖమ్మం డిసెంబర్ 28, ప్రభాతవార్త:

హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలోని ఎల్ ఐ జి ఫ్లాట్ల విక్రయాలు కేటాయింపు ప్రక్రియపై అవగాహన కల్పించడానికి శ్రీరాం నగర్ లోని హౌసింగ్ బోర్డు ప్రాజెక్టు సైట్ వద్ద నేడు అధికారులు అందుబాటులో ఉండనున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా ఖమ్మంకు వస్తున్నారని హౌసింగ్ బోర్డు చీఫ్ ఇంజనీర్ వి. రమణారెడ్డి , బోర్డు కార్యదర్శి ఎస్. విమల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అధికారుల బృందం సోమవారం ఉదయం (డిసెంబరు 29 వ తేదీ) 11.30 నుండి మధ్యాహ్నం 1.30 గం. లవరకు అందుబాటులో ఉంటారని,ఖమ్మం శ్రీరాం నగర్ లో హౌసింగ్ బోర్డు, ప్రేవేటు భాగస్వామ్యంతో నిర్మించిన అపార్ట్ మెంట్ లలో



ని ఫ్లాట్లను అఫర్డబుల్ హౌసింగ్ కింద అల్పాదాయ వర్గాల ప్రజలకు విక్రయించాలని నిర్ణయించి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. మార్కెట్ కంటే తక్కువ ధరల్లో రూ.11.25 లక్షలకే అందుబాటులోకి వస్తున్న ఈ ఫ్లాట్లకు సంబంధించి దరఖాస్తు చేసుకునే విధానం, కేటాయింపు పద్ధతులు తదితర అంశాలపై అవగాహన కల్పించడానికి, స్థానికుల సందేహాలను నివృత్తి చేసేందుకు అధికారుల బృందం ఖమ్మంలో అందుబాటులో ఉండనున్నారని ఆ ప్రకటనలో తెలిపారు. ఫ్లాట్లు కొనుగోలుకు ఆసక్తి ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, సందేహాలను నివృత్తి చేసుకోవాలని బోర్డు కార్యదర్శి విజ్ఞప్తి చేశారు.




## వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త:

వైష్ణవ దేవాలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.కరిగిరి శ్రీరంగనాథ క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా 12 వ రోజు ఆండాళ్ అమ్మవారి పల్లకి సేవ, గోదా అర్చన, తిరుప్పావై సేవాకాలం, వన్నెంద పాశుర విన్నపం వైభవంగా నిర్వహించారు.తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో దరూరి గోదాలక్ష్మీ తిరుప్పావై పాశుర వైభవాన్ని భక్తులకు వివరించారుఆలయ అనువంశిక అర్చకులు శ్రీమాన్ బూరుగడ్డ కందాళై వెంకటకృష్ణమాచార్యులు గారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ధనుర్మాస విశేషపూజలను ఆచార్య సాందీప్, ఆచార్య శ్రీరామ్ నిర్వహించారు.



### - ముక్కోటికి తరలిరండి

ఖమ్మం నగరంలో రంగనాయకులగుట్టపై కొలువై ఉన్న స్వయంభు కరిగిరి శ్రీలక్ష్మీ రంగనాథ స్వామి వారి దేవస్థానంలో ఈనెల 30 మంగళవారం వైకుంఠ ఏకాదశి ముక్కోటి సందర్భంగా తెల్లవారుజామున 2 గంటలకు శ్రీ భూ నీళా గోదా సమేత లక్ష్మీ రంగనాథ స్వామివారికి ప్రత్యేక అభిషేకం 4.30 నిమిషాలకు ఆండాల్ కోవెల సేవ ఉదయం 5:30 కు శేష



శయన రూపంలో శ్రీరంగనాథుని ఉత్తర ద్వార దర్శనం అత్యంత వైభవంగా నిర్వహించబడును. సా.530 గం.లకు రాపత్తు ఉత్సవములు ప్రారంభమగును. డిసెంబర్ 31 బుధవారం ద్వాదశి సందర్భంగా శ్రీ రంగనాథుని సన్నిధిలో అన్న ప్రసాద వితరణ జరుగును. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరంగనాథ స్వామివారిని ఉత్తర ద్వారంలో దర్శనం చేసుకోవాల్సిందిగా ప్రధాన అర్చకులు బూరుగడ్డ శ్రీధరాచార్యులు కోరారు.

## ఓల్గా స్త్రీవాదం..సమాజ గమ్యం... గమనం

### - కేంద్ర సాహిత్య అకాడమీ ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు

### తెలుగు విభాగ కన్వీనర్ ఆచార్య సి.మృణాళిని

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త:

సామాజిక అసమానతలు,పితృస్వామిక భావ జాల అణచివేతల సారమే ఓల్గా రచనల స్త్రీవాద గమ్యము..గమనంగా తెలుగు సాహిత్యంలో తనదైన శైలిలో ముద్ర వేశారని ప్రముఖ సాహిత్య విశ్లేషకురాలు, విశ్రాంత ఆచార్యులు కేంద్ర సాహిత్య అకాడమీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు, తెలుగు విభాగ కన్వీనర్ ఆచార్య సి.మృణాళిని అన్నారు.ఆదివారంనాడు ఖమ్మం వేదికగా స్వేచ్ఛావరణం ఆధ్వర్యంలో ఓల్గాకు 75 యేళ్లు నిండిన సందర్భంగా ఖమ్మం కళా ఉత్సవం పేరిట నిర్వహించిన ఓల్గా సాహిత్య సమాలోచన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని కీలకోపన్యాసంచేశారు. ఓల్గా స్త్రీల హక్కుల గురించి , స్వేచ్ఛ సమానత్వం గురించి తన కథలు, నవలలు, కవిత్వం, వ్యాసాలు, సంపాదకీయాలు , సీరియల్స్ ద్వారా జెండర్ వివక్ష లేని మానవహక్కుల గురించి రాశారని పేర్కొన్నారు.తెలుగు సాహిత్యంలో స్త్రీ వాద అస్తిత్వ స్పృహ తో అనేక ప్రక్రియలను పరిపుష్టం చేశారని తెలిపారు.ప్రముఖ కథా రచయిత్రి వి.ప్రతిమ మాట్లాడుతూ ఓల్గా రచనలు స్త్రీల సాధికారత , అస్తిత్వ చైతన్య ప్రకటనగా కనిపిస్తూనే సమాజంలో ఉన్న కుటుంబ రాజకీయ సాంస్కృతిక ప్రభావాన్ని, వాటి స్వరూపాల ను ఆవిష్కరించారని తెలిపారు. స్వేచ్ఛావరణం సమన్వయకర్త సుమతి కార్యక్రమ లక్ష్య ప్రకటన చేశారు. తొలుత ఓల్గా గత యాభై యేళ్ళ గా చేసిన రచనల సారాంశ పోస్టర్ల ప్రదర్శన ను అడ్వకేట్ పి.సంధ్యారాణి ప్రారంభించారు.అనంతరం ఓల్గాతీరం పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించారు.కార్యక్రమంలో రచయిత్రులు పాటి బండ్ల రజని, సభాధ్యక్షురాలు ప్రముఖ రచయిత్రి వి.సునంద, ఆత్మీయ అతిథులు



డా.కె.ఆనందవాణి, డా.నాగమణి,డా.జతిన్ కుమార్, ప్రముఖ రచయిత అక్కినేని కుటుంబరావు రవిమారుత్, కె.ఆనందాచారి, ఆర్.పార్వతిరెడ్డి, జి.సౌభాగ్య, కె.శైలజ, ఎస్.రాధికారెడ్డి, ఫణిమాధవి, ఎస్.స్పందన, టి.లక్ష్మి, ఖమ్మం స్వేచ్ఛావరణం బృందం సభా సమన్వయం చేశారు. ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల విద్యార్థులకు ఓల్గా రాజకీయ కథలు విశ్లేషణ అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు నగదు బహుమతులు అందజేశారు.చివరగా ప్రతిఘటనాస్వరాల పేరిట డా.సింధూజ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆరియ యూనివర్సిటీ సిలికానాంధ్ర బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహూతులను అలరించినది. ఓల్గాను ఖమ్మం సాహిత్య సాంస్కృతిక సంస్థలు, వివిధ రంగాల ప్రముఖులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కవులు రచయితలు, వివిధ రంగాల ప్రముఖులు తదితరులు ఘనంగా సత్కరించారు. చివరగా ఓల్గా తన స్పందన తెలుపుతూ సమాజంలో ఉన్న సామాజిక సంక్లిష్టత తన రచనల నేపథ్యమని తెలిపారు. స్త్రీల మధ్య సహకారం ఉండాలని, పితృస్వామిక భావ జాలం స్త్రీలను అనేక రకాలుగా విభజిస్తున్న నేపథ్యంలో తన రచనలు సంఘటిత పరచడానికి, స్త్రీ అస్తిత్వ ప్రకటితంగా ఉంటాయని వెల్లడించారు. నిర్ణాయాధికారం స్త్రీల చేతుల్లో ఉండాలని ఆకాంక్షించారు.

## అలరించిన మెగా సినీ సంగీత విభావరి

ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త:

భక్తరామదాసు కళాక్షేత్రంలో మదిలో... వీణలు మ్రోగే... మెగా సినీ సంగీత విభావరిలో ఆలపిచ్చిన పాటలు వచ్చిన ప్రేక్షలను ఆకర్షించాయి . ముందుగా ఘంటసాల చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు ప్రముఖ న్యాయవాది జల్లా లక్ష్మీనారాయణ , నెల నెల వెన్నెల ఎస్ కుమార్ , సెలవోటి చంద్రమోహన్ లు హాజరయ్యారు . స్వరమాధురి కల్చరల్ యూనిట్ అధ్యక్షులు , ప్రముఖ గాయకులు ఆదిరాజు పురుషోత్తమరావు , జనరల్ సెక్రెటరీ యస్ ప్రకాష్ , జూనియర్ ఘంటసాల ఆరేపల్లి పున్నయ్య ,




ఇంద్రనోమిక ఎస్వీ రమణ , మోహన్ రావు , 3 ఇంటర్నేషనల్ రికార్డ్ హోల్డర్ వంజా మాలతినాయుడు, సీనియర్ గాయకులు జనార్ధన్, దేవి ప్రియ, శ్రీదేవి, స్నేహ, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో క్రైస్తవులు అగ్ర భాగాన నిలవాలి

### - వివక్షత లేని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి
### - జూబ్లీ ముగింపు వేడుకలలో బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్
### - ఆకట్టుకున్న జూబ్లీ శిలువతో మహా ప్రదర్శన, తిరు కుటుంబ విందు

ఖమ్మం, కల్చరల్ డిసెంబర్ 28, ప్రభాతవార్త: ప్రజాసేవలో



క్రైస్తవులందరూ అగ్రభాగాన నిలవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా మేత్రాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలియజేశారు. స్థానిక కరుణగిరిలో ఆదివారం జూబిలీ వసంతాల ముగింపు వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత జూబిలీ పతకాన్ని అవరోహణ చేసి జూబిలీ శిలువతో మత గురువులు, విశ్వాసులతో కలిసి మహా ప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం కృతజ్ఞత పూజా కార్యక్రమంలో బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ పూర్వ ఫ్రాన్సిస్ పోప్ ప్రపంచవ్యాప్తంగా 2025 సంవత్సరాన్ని జూబిలీ వసంతాల సంవత్సరంగా ప్రకటించడంతో ఖమ్మం మేత్రాసనం ఆధ్వర్యంలో సంవత్సరం పాటు పలు సేవా కార్యక్రమాలను విశేష రీతిలో నిర్వహించామని తెలిపారు. ఏసుప్రభువు వివక్షత లేకుండా సర్వ మానవాళిని అక్కున చేర్చుకొని నిత్యం భరోసా కల్పించారని , ఇదే స్ఫూర్తితో క్రైస్తవులందరూ ఎటువంటి బేషజాలు లేకుండా తమ తోటి మానవుల పట్ల కరుణ, దయ, శాంతి, సమాధానంతో మెలగాలని బిషప్ కోరారు. ఈ సంవత్సర కాలంలో మేత్రాసనం ఆధ్వర్యంలో విద్యార్థులకు రెమిడీయల్ పాఠశాలల ద్వారా నాణ్యమైన ఆంగ్ల బోధనతో కూడిన తరగతులను నిర్వహించామని ప్రజలకు వైద్య సౌకర్యాలు అందించామని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి నిత్యావసర సరుకులు అందించడమే కాకుండా, రోగుల కోసం రక్తదాన శిబిరాలను నిర్వహించి ఆదుకోవడం జరిగిందన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలని అధికారులకు మహా ప్రదర్శన ద్వారా తెలియజేశామన్నారు. ఏసుక్రీస్తు ఎటువంటి వివక్షత లేకుండా ప్రజలందరినీ సమానంగా ప్రేమించారని , ఆయన అనుచరులుగా మనం కూడా ఆ లక్ష్యంతోనే పనిచేయాలని బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ఆకాంక్షించారు. ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాలలో విజయం సాధించిన గ్రామ సర్పంచులను, ఉప సర్పంచ్లను , 50 ఏళ్ల వైవాహిక జీవితం గడిపిన వారిని, 25 సంవత్సరాల పాటు చర్చి ల ద్వారా సేవలు అందించిన ఉపదేశకులను బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ఘనంగా సత్కరించారు. అనంతరం 2000 మందితో కలిసి తిరుకుటుంబ విందులో బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ వేడుకలలో మత గురువులు ఫాదర్ టి. శౌరి , ఫాదర్ సురేపల్లి ఐజక్, ఫాదర్ జ్యాన్సిస్ , ఫాదర్ కొమ్ము ఆంతోనీ, ఫాదర్ సురేష్, ఫాదర్ విజయ్, ఫాదర్ రాజు, ఫాదర్ జోసెఫ్, మఠకన్యలు, కమిటీల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వికసించిన క్రీడా కుసుమం

**- ఆదివాసీ విద్యార్థిని అద్భుత**

**- ప్రతిచదువుతో సమానంగా క్రీడల్లో రాణింపు**

**- తెలంగాణా అండర్ 19 టీమ్‌కి కెప్టెన్‌గా ఎన్నిక**

**- అశ్వాపురం మండలానికి మరోఖ్యాతి**



అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 28:

ఆదివాసీ గూడెంలో వికసించిన క్రీడా కుసుమం కొమరం జ్యోతి. చదువుతో పాటు సమానంగా క్రీడల్లో రాణిస్తూ క్రికెట్ లో ఆల్ రౌండర్ గా,బ్యాట్స్మెన్ గా ప్రతిభా పాటవాలు చూపుతూ అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు తెలంగాణ అండర్ 19 క్రికెట్ టీం కి కెప్టెన్ గా ఎన్నికయింది. అశ్వాపురం మండలంలోని ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం గ్రామంలో కొమరం నవ భారతి ప్రధమ కుమార్తె కొమరం ఝాన్సీ చిన్నప్పటి నుంచి క్రికెట్ అంటే చాలా పిచ్చి. తన విద్యాభ్యాసం 5వ తరగతి నుంచి పదవ తరగతి వరకు మణుగూరులోని గురుకుల ఆశ్రమ పాఠశాల నందు విద్యాభ్యాసం కొనసాగించిన కొమరం ఝాన్సీ తన చదువుతోపాటు క్రీడల్లో కూడా ఎక్కువగా ఆసక్తి కనబరిచి రాణించేది. 2023 లో అశ్వాపురంలో జరిగినస్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 నందు ఖమ్మం క్రికెట్ జట్టులో పాల్గొని తన జట్టును మూడవ స్థానంలో నిలబెట్టింది. 2024 అండర్ 19 లో బెస్ట్ బ్యాట్స్మెన్ అవార్డు గెలుచుకుంది. ఇన్ని రకాలుగా వివిధ స్థాయిలో ఉన్న క్రికెట్ జట్టులలో ఆడుతూ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన లీగ్స్ మ్యాచ్ ల లోపు, ప్రైవేటు నేషనల్ గేమ్స్ లోను అత్యున్నత ప్రతిభను కనబరిచి కర్ణాటకలో జరిగిన 2025 ప్రైవేట్ నేషనల్ గేమ్స్ నందు తెలంగాణ జట్టులో ఆడి తెలంగాణ జట్టుకు రెండవ స్థానాన్ని సాధించిపెట్టింది. 2025 సంగారెడ్డిలో జరిగిన అండర్ 19 లో ఖమ్మం జట్టుకు వాడి తను కెప్టెన్ గా ఆ జట్టును రెండో స్థానంలో నిలబెట్టింది. ప్రస్తుతం ఇంటర్మీడియట్ చదువుతున్న కొమరం ఝాన్సీ తను చదువుతున్న చదువుతోపాటు క్రికెట్ ను కూడా ప్రాణంగా ప్రేమిస్తుంది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 క్రికెట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ అండర్ 19 టీం కి కెప్టెన్ గా ఎన్నికయింది. అశ్వాపురం మండలానికి మరో ఖ్యాతిని సాధించి పెట్టిన ఈ ఆదివాసి ఆణిముత్యాన్ని పలువురు అభినందించారు. భారత మహిళా జట్టులో స్థానం సంపాదించి భారతజట్టులో ఆడటమే తన లక్ష్యమని ఆస్థానం సాధించేదాకా విశ్రమించనని కొమరం ఝాన్సీ తెలియజేశారు.

**- ఝాన్సీ ని అభినందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 కెప్టెన్ గా ఎన్నికైన కొమరం ఝాన్సీ ని ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి అభినందించారు. ఆర్థిక పరంగా నిరుపేద కావడంతో ఐదువేల రూపాయలు ప్రయాణ ఖర్చులకు ఆర్థిక సహాయం అందించారు.

**- గ్రామస్తులు అభినందనలు**

వెంకటాపురం గ్రామపంచాయతీ వాస్తవ్యురాలైన కొమరం ఝాన్సీని ఆ గ్రామ సర్పంచ్ మడక మూలమ్మ మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ఎస్కే అంకుష్ అలీ తాటి శ్రీను పలువురు అభినందించారు.

# మహాత్మా గాంధీ పేరు తొలగిస్తే ఉద్యమం తప్పదు

**- రహదారిపై నిరసన తెలిపిన ఎమ్మెల్యే పాయం**

పినపాక, ప్రభాతవార్త, డిసెంబర్ 28:

జాతిపిత,గాంధీజీ మహానుభావుడి పేరును సంక్షేమ పథకం నుంచి తొలగించడం ప్రజాస్వామ్యానికై అవమానకరం అనిస్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.ఈ సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామనాథం ఆధ్వర్యంలోఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గాంధీ బొమ్మలు చేతపట్టుకొని కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు.ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఇ బయ్యారం ప్రధాన రహదారిపై కూర్చొని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నిరసన తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే పాయంమాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగిస్తే మరో ఉద్యమం తప్పదని అన్నారు.



కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం పేదలు,రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తూ మహాత్మా గాంధీ పేరును తొలగించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. మహాత్మా గాంధీ పేరు దేశానికి గర్వకారణమని, అలాంటి మహానుభావుని పేరును సంక్షేమ పథకం నుంచి తొలగించడం ప్రజాస్వామ్యానికి అవమానమని అయన విమర్శించారు.గాంధీ పేరు తొలగిస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడం జరుగుతుంది అని అయన హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచి గెలిచిన సర్పంచ్ లు,ఉపసర్పంచులు,వార్డు మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉలిక్కిపడ్డ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు

**- పంచాయితీ తీర్పుతో విస్మయం**

**- మొదలైన రోడ్డు విస్తరణ పనులు**

**- బిఆర్ఎస్ పోరాట ఫలితమే**

**- మండల అధ్యక్షుడు కోడి అమరేందర్**



అశ్వాపురం, ప్రభాతవార్త డిసెంబర్ 28:

అశ్వాపురం మండల కేంద్రంలోని రోడ్డు విస్తరణ సెంట్రల్ లైటింగ్ ,మెయిన్ రోడ్డుకు రెండు ప్రక్కలా డ్రైనేజీ కోసం అశ్వాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్,అశ్వాపురం గ్రామ పంచాయతీ ప్రజల మరియు చిరు వ్యాపారుల కోరిక మేరకు అప్పటి పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినారని,నూతన ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయినా పనులు పూర్తి చేయకుండా ఉండటంతో మొన్నటి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజల తీర్పు ను చూసి హుటాహుటిగా పనులు ప్రారంభించారని,ఈ పనులు ప్రారంభించి ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అశ్వాపురం బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అశ్వాపురం అభివృద్ధి కొరకు ఎన్నో ఏళ్లుగా తీరని సమస్యగా ఉన్న డ్రైనేజీ,రోడ్డు విస్తరణ,సెంట్రల్ లైటింగ్ కోసం గత ప్రభుత్వ హయాంలో రేగా కాంతారావు కోట్ల రూపాయలు తీసుకువస్తే ఆ పనులు పూర్తి చేయాలని,గ్రామ పంచాయతీ ప్రజల,వ్యాపారస్తుల ఇబ్బందులు తీర్చాలని ఈ రెండు సంవత్సరాల కాలంలో బి ఆర్ ఎస్ మండల కమిటీ మరియు అనుబంధ యువజన సంఘం ఆధ్వర్యంలో అనేకసార్లు ర్యాలీలు,ధర్నాలు,నిరసనలు,పత్రికా సమావేశాలు నిర్వహించి రెండు సంవత్సరాలుగా తట్టెడు మట్టి తీయకుండా,పనులు పూర్తిచేయకుండా ఉన్న ప్రభుత్వాన్ని నిద్రలేపటం జరిగిందన్నారు.ఇటీవల జరిగిన అశ్వాపురం మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల లో ప్రజలు అధికార పార్టీ కి జలక్ ఇచ్చి గతంలో ఉన్న మెజార్టీ ను పూర్తిగా తగ్గించి ప్రజా సమస్యల పై పోరాడే బి ఆర్ ఎస్ పార్టీ ని విశ్వసించిన నేపథ్యంలో నేడు స్థానిక ప్రజా ప్రతినిధులు ,ప్రజలు ఇచ్చిన ప్రజా తీర్పుకు భయపడి గత్యంతరం లేక నేడు అధికార ప్రభుత్వం పనులు చేయవలసిన సందర్భం ఏర్పడింది అన్నారు.వ్యాపారుల సౌకర్యాల కోసం కోట్ల రూపాయలు గత ప్రభుత్వం మంజూరు చేస్తే అదే వ్యాపారులను ఆ పనుల పూర్తి కోసం రోడ్లెక్కించిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.ముమ్మాటికి అశ్వాపురం లోని రోడ్డు విస్తరణ,సెంట్రల్ లైటింగ్,డ్రైనేజీ ల నిర్మాణం,రైల్వేస్టేషన్ రహదారి నిర్మాణం గొప్పతనం బి ఆర్ ఎస్ పార్టీకి,మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కె దక్కుతుందన్నారు.అలాగే గత ప్రభుత్వం హాయంలో రేగా కాంతారావు మంజూరు చేసిన కోట్ల రూపాయల పనులు ఇంకా కొన్ని మొదలు పెట్టలేదని,కొన్ని అసంపూర్తిగా ఉన్నాయని వాటిని కూడా తొందరగా మొదలుపెట్టి పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,లేనిచో ఆ పనుల మీద కూడా బి ఆర్ ఎస్ పార్టీ సమర శంఖారావం పూరిస్తుందని హెచ్చరించారు.




# అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ సంకల్పం

**- పినపాక ఎమ్మెల్యే పాయం**

**- మణుగూరులో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 28:



మణుగూరులో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలం, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని మణుగూరు మండలంతో పాటు పట్టణంలోని ఐఎన్‌టీయూసీ బొగ్గు ముఠా కార్మిక సంఘం, 14 టిప్పర్ యూనియన్ అసోసియేషన్, మణుగూరు లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సమితి సింగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం అందించడంలో కాంగ్రెస్ పార్టీ చేసిన మహోన్నతమైన త్యాగాలు, అమర వీరుల అపూర్వ పోరాటాలు, లక్షలాది కార్యకర్తల అంకితభావాన్ని స్మరించుకుంటున్నారని అన్నారు. మహాత్మా గాంధీ అహింసా ఉద్యమం నుంచి నెహ్రూ దూరదృష్టి వరకు, సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యత పాత్ర నుంచి, ఇందిరాగాంధీ ధైర్య నిర్ణయాల వరకు ప్రతి దశలో కాంగ్రెస్ పార్టీ దేశ గౌరవాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడిందన్నారు. అన్ని రంగాల్లో పని చేసే కార్మిక వర్గానికి హక్కులు, గౌరవం, భద్రత కల్పించిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ముఖ్యంగా రైతులు, పేదలు, మహిళలు, యువత సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల మధ్యే పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , కాటబోయిన నాగేశ్వరరావు,, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు ఐఎ న్టీయూసి రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా, బొగ్గు ముఠా అధ్యక్షులు రాంబాబు, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, 12 టైర్ సెక్రటరీ సురేందర్ రెడ్డి, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ , ,గుట్టమల్లారం సర్పంచ్ పూజిత వార్డు మెంబర్లు,మండల ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ హెల్త్ క్యాంప్

మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 28:





మణుగూరు లయన్స్ క్లబ్, మణుగూరు విజన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మణుగూరు మున్సిపాలిటీలోని చినరావి గూడెం గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్ లో ప్రజలకు ఉచితంగా షుగర్, బీపీ పరీక్షలతో పాటు ఇతర సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్సీ లయన్ ముత్తం శెట్టి నాగేశ్వరావు, డీ సీ లయన్ డాక్టర్ సమ్మయ్య , లయన్స్ క్లబ్ మణుగూరు విజన్ ప్రెసిడెంట్ సురేష్, లైన్స్ క్లబ్ మణుగూరు సెక్రటరీ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బెదిరింపులను తలదన్ని గులాబీ గెలుపు

**- మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్**

ఇల్లందు అర్బన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో ఘనవిజయం సాధించిన ఇల్లందు మండల సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డు మెంబర్లను మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ సత్కరించారు. శీలం రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. హరిప్రియ నాయక్ మాట్లాడుతూప్రజాస్వామ్య విజయంఈ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి



మరియు అధికార పార్టీ బెదిరింపులకు మధ్య జరిగిన పోరాటమని, పోలీసు కేసులు, ఒత్తిళ్లను తట్టుకుని నిలబడిన కార్యకర్తలే అసలైన సైనికులని కొనియాడారు. ప్రభుత్వం నుండి వచ్చే నిధులు ఆపేస్తామని, ఇందిరమ్మ ఇళ్లు రావని భయపెట్టినా ప్రజలు కేసీఆర్ నాయకత్వంపై నమ్మకంతో బీఆర్ఎస్ వైపు నిలిచారని అన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటానని సర్పంచులు, వార్డు మెంబర్లను ఇబ్బంది పెడితే సహించేది లేదని, రెండేళ్ల తర్వాత వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని, అప్పుడు ప్రతిదీ వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు. గెలిచిన ప్రతినిధులు గ్రామాల అభివృద్ధి కోసం పోరాడాలని, ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, దేవిలాల్ నాయక్, శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక, ప్రమోద్ మరియు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- కాంగ్రెస్ పార్టీ అన్నపురెడ్డిపల్లి మండలాధ్యక్షుడు వనమా గాంధీ**

అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 28,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టిపిసిసి),డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ(డిసిసి),అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యుడు జారే ఆదినారాయణ ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు,కార్యకర్తలు ఆదివారం జరుపుకున్నారు.కాంగ్రెస్ పార్టీ అన్నపురెడ్డిపల్లి మండలాధ్యక్షుడు వనమా గాంధీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో పార్టీ జెండాను ఎగరవేశారు.వనమా గాంధీ మాట్లాడుతూ రైతులకు,కూలీలకు,మహిళలకు, యువతకు మేలు చేసేలా ఎన్నో మంచి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు చల్లా పుల్లయ్య, సీనియర్ నాయకుడు బాణావత్ భీముడు,ఎస్సి ఎల్ అన్నపురెడ్డిపల్లి మండలాధ్యక్షుడు వై వెంకటేశ్వర్లు,నాయకులు దోసపాటి రాంబాబు, శంకర్రావు, కంచర్ల రాఘవ,గోళ్ళ పుల్లారావు,మహేష్,పెంకె వెంకటేశ్వర్లు, ముక్తేశ్వరరావు, దారా ప్రదీప్ కృష్ణ,వేముల రాకేష్,కొత్తగూళ్ల సీతయ్య, పసుమర్తి ప్రభాకర్రావు, చిట్లూరి రవి,కంచర్ల రాఘవ,మడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ములకలపల్లిలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ వేడుకలు..

**- దేశానికి స్వాతంత్రం, తెలంగాణకు రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే...**

**- మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్**

ములకలపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :




భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ములకలపల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి ముఖ్య అతిథులుగా హాజరై, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాండ్ర ప్రభాకర్ మరియు బత్తుల అంజి మాట్లాడుతూ.. భారతదేశానికి స్వేచ్ఛా వాయువులను అందించిన ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని కొనియాడారు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటాన్ని గుర్తించి, మూడున్నర కోట్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని గుర్తుచేశారు. ప్రజల పక్షాన నిలబడి సేవ చేయడమే కాంగ్రెస్ కార్యకర్తల లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరటూరు కృష్ణ (మాజీ శితిదిళీ చైర్మన్), పువ్వాల మంగపతి (వైస్ చైర్మన్), కుంజా వినోద్ (జగన్నాధపురం సర్పంచ్). గాడి తిరుపతి రెడ్డి, కొప్పుల రాంబాబు, ఖాదర్ బాబా, పాలకుర్తి రత్న భూషణం, గాదెగోని జగదీష్, పసుపులేటి గణపతి. పాలకుర్తి సమిత్ పాలకుర్తి రవి, గుర్రం జయసుధ, బూరుగుపల్లి పద్మశ్రీ, మీడియం నారాయణ, సోయం బోడప్ప, మడకం శ్రీను, శేషమటం వెంకటేశ్వరరావు, గుర్రం కృష్ణమూర్తి, ముదిగొండ శ్రీను, దుగ్గి సంపత్, పద్దం నాగరాజు, జమిలి ప్రదీప్, మడకం రవి, మరియు గుండాలపాడు ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ వేడుకలు

**జూలూరుపాడు, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్రంలో కాంగ్రెస్ పాత్ర అమోఘమని, దేశ అభివృద్ధితో పాటు దేశ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతగానో కృషి చేసిందని



అన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా కాంగ్రెస్ పార్టీ నిలిచిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సుదీర్ఘ పోరాటాన్ని గుర్తించి, మూడున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి సేవ చేయడమే కాంగ్రెస్ కార్యకర్తల లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, సర్పంచులు బానోతు మంగులాల్, గంగావత్ నవీన్, కొర్సా రమేష్, భూక్య ప్రసాద్, మండల నాయకులు దుద్దుకూరు మధుసూదన్ రావు, వేల్పుల నరసింహారావు, యండపల్లి చిట్టిబాబు, రామిశెట్టి నాగేశ్వరరావు, దుద్దుకూరు సుమంత్, గోపురామకృష్ణ, మెంతుల కృష్ణ పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## 42 శాతం రిజర్వేషన్లే లక్ష్యం..

**- తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాటం**

**- బీసీ జేపీసీ కన్వీనర్ వెంకట్ గౌడ్..**

ఇల్లందు, డిసెంబరు 28, ప్రభాతవార్త:



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్రంలోని అఖిలపక్ష ప్రజాప్రతినిధులు, నాయకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని బిసి సంఘాల రాష్ట్ర జేపీసీ కన్వీనర్ మడత వెంకట్ గౌడ్ కోరారు. ఆదివారం ఏక్తా హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్రవర్ణానికి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంఘాల అభివృద్ధి కోసం 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న కృతనిత్యంతో అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టగా అన్నిపక్షాలకు చెందినవారు మద్దతు ఇచ్చారని దీన్ని తెరపైకి తీసుకువచ్చి బీసీలకు న్యాయం చేయాలన్న సీఎం పట్టుదల కృషికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ రిజర్వేషన్ ను పూర్తిస్థాయిలో సాధించాలంటే కాంగ్రెస్ అగ్ర నాయకత్వంతో పాటు రాష్ట్రంలోని అన్ని పార్టీలకు చెందిన అధినాయకులు అందరిని కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. 42 శాతం రిజర్వేషన్ కల్పన కోసం ఈనెల 31న హైదరాబాదులో అఖిలపక్ష సమావేశంలో బీసీ సంఘ ఉద్యమ కార్యచరణ ప్రకటించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని ఏ విధంగా అయితే సాధించుకున్నామో అదే తరహాలో బహుజన సంఘాల ఐక్యత రాగంతో 42 శాతం రిజర్వేషన్ సాధించుకునేందుకు దశల వారి ఉద్యమాలను చేపట్టనున్నట్లు, అందులో భాగంగానే ఈ నెల 31న జరిగే అఖిలపక్ష సమావేశంలో అనేక తీర్మానాలను బీసీ సంఘం ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా త్వరలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో బీసీ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## నూతన ప్రజాప్రతినిధులకు సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 28 :** మణుగూరు మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన వారు అన్ని రాజకీయ పార్టీల నుండి గెలుపొందిన నూతన ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల అధ్యక్షులు వన్నం కృష్ణమోహన్,వలసాల వెంకట రామారావు,ఎడవల్లి వెంకటయ్య, కుర్రి నాగేశ్వరరావు,వుటుకూరు సత్యనారాయణ,గోపిశెట్టి శివయ్య, గాజుల రమేష్, పోట్ల ముత్తయ్య, లక్ష్మీశెట్టి ప్రసాద్, పెండ్యాల నాగేశ్వరరావు, మామిడిపల్లి సీతారాములు, మామిడిపల్లి శ్రీనివాస్,మిరియాల భాస్కర్ బత్తిని రామచందర్, మీసాల దుర్గారావు, మేడ నాగేశ్వరరావు,అమూల్ శ్రీనివాస్, ఏనుగుల శ్రీనివాస్, తంతరపల్లి శోభన్, తంతరపల్లి కృష్ణ,బత్తుల శ్రీనివాస్, పూజారి చందు, గాండ్ల సురేష్, గువ్వా రాంబాబు, పెనుగొండ మహేష్ మాదాడి రాజేష్, మద్దిశెట్టి అనిల్ నాయుడు, అడబాల సత్యవతి, బిల్లా రూప, దాచేపల్లి దుర్గ తదితరులు పాల్గొన్నారు.



## విద్యా వైద్య రంగాలకు నా మొదటి ప్రాధాన్యం ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట రూరల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త*

నియోజకవర్గంలో విద్య వైద్య రంగాలకు నా మొదటి ప్రాధాన్యత అని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఆర్ఎంపీడబ్ల్యూఏ మండల సమావేశంలో



ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామాల్లో చిన్నచిన్న అనారోగ్య సమస్యల నుంచి అత్యవసర పరిస్థితుల వరకు ముందుగా స్పందించేది ఆర్ఎంపీలేనని తెలిపారు. గ్రామీణ ప్రజల ప్రాణాలు కాపాడటంలో ఆర్ఎంపీల సేవలు మరువలేనివని పేర్కొన్నారు. అయితే ఆర్ఎంపీ వైద్యులు తమ పరిధులు దాటి చికిత్సలు చేయకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఆర్ఎంపీలకు సంబంధించిన సమస్యలను అసెంబ్లీలో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనకు విద్య వైద్యం అంటే ప్రత్యేకమైన మక్కువ ఉందని అందుకే వీటికి ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీడబ్ల్యూఏ జిల్లా అధ్యక్షులు కొమరయ్య, రామ్మూర్తి, రాంబాబు ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్ర రావు, గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లగూడెం లో బిఆర్ఎస్ లో భారీగా చేరికలు

### పార్టీ జెండాను ఆవిష్కరించిన ఉప సర్పంచ్ శెట్టి శ్రీనివాస్

*కామేపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామం లో బిఆర్ఎస్ పార్టీలో ఆదివారం భారీగా చేరారు.టిడిపి,సీపీఐ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.చేరిన వారిలో టిడిపి గ్రామ శాఖ



వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుగు రాము,ప్రధాన కార్యదర్శి గోకర ఉపేందర్,గాడిపెల్లి రమేష్ నక్కరాజు,గోకర కిషన్ రావు,బొంగాని అ నంత రాములు,ఇరగదిండ్ల రాజేందర్, గుణగంటి రాజేష్,నూతలపాటి నాగేశ్వర రావు,వేముల శ్రీను,లింగంపల్లి వీరయ్య, బొంగాని ఆంజనేయులు వీరితో పాటు పలు కుటుంబాలు ఉన్నాయి.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా మాజీ మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య హాజరై కం దువాలు కప్పి పార్టీలోకి సాదరంగా వారి ని ఆహ్వానించడం జరిగింది.అనంతరం గ్రామ ఉపసర్పంచ్ శెట్టి శ్రీనివాస్ తొలిసారి ఉపసర్పంచ్ హోదా లో బిఆర్ఎస్ జండా ను ఆవిష్కరణ చేశారు.అనంతరం వారి ని సన్మానించి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్ర మంలో నాయకులు కంపసాటి సురేష్, అంగడాల అనంత రాములు,అంగడాల నరేష్,బొంగాని కృష్ణ, కోల రమేష్,శెట్టి సంతోషరావు,మహిళా గ్రామ అధ్యక్షురా లు కోలా పద్మ,ముత్యం మోనిక,వార్డు మెంబర్ శెట్టి మాధవి,బొంగాని సత్యనా రాయణ,ముత్యం రామకృష్ణ,అంగడాల హనుమంతరావు,లక్ష్మయ్య,పుచ్చకాయ ల హనుమంతు,గ్రామస్తులు భారీ సంఖ్య లో పాల్గొన్నారు.



## మంత్రి తుమ్మలను కలిసిన సత్తుపల్లి ఎమ్మెల్యే

*దమ్మపేట డిసెంబర్ 28 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్ట రాగమయి దయానంద్ కలవడం



జరిగింది. మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో తుమ్మల నాగేశ్వరరావు స్వగృహంలో కలుసుకొని సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న పలు సమస్యలను తుమ్మల దృష్టికి తీసుకువచ్చారు. వీరితోపాటు అశ్వారావుపేట సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచులు కూడా మంత్రి తుమ్మలను కలిశారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా పనిచేసే గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని తుమ్మల కొత్త సర్పంచులను కోరారు. వారితోపాటు పలువురు ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను మంత్రి తుమ్మలకి వినతి పత్రాల ద్వారా ఇచ్చారు. మంత్రి తుమ్మలను కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

*దమ్మపేట డిసెంబర్ 28 ప్రభాతవార్త*

మండలంలోని పట్వారి గూడెం ఎంపీపీఎస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదివారం ప్రారంభించారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న మెచ్చు వెంకటేశ్వర్లు, విజయరాణి దంపతులు తమ కుమార్తె మెచ్చు తేజస్విని జ్ఞాపకార్థంగా పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు కోసం సేవా కార్యక్రమాన్ని చేపట్టి తమ సొంత ఆర్థిక ఖర్చులతో సుమారు రూ.50 వేల విలువైన గ్రంథాలయానికి అవసరమైన పుస్తకాలు అలమారలు కుర్చునే వసతులు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేసి ప్రత్యేక గదిలో గ్రంథాలయాన్ని రూపొందించారు. గ్రంథాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ తమ వ్యక్తిగత బాధను సేవగా మార్చి విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమం చేయడం నిజంగా అభినందనీయమని ఇది ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మెచ్చు వెంకటేశ్వర్లు – విజయరాణి దంపతుల సేవాభావాన్ని ప్రత్యేకంగా అభినందిస్తూ ఈ గ్రంథాలయాన్ని పాఠశాల విద్యార్థులకు అంకితం చేశారు. పుస్తక పఠనం ద్వారా విద్యార్థులు మంచి విజ్ఞానం సంపాదించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, ఎంఈఓ కీసరి లక్ష్మీ , దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి , గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యా యులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

*దమ్మపేట రూరల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త :*

స్థానిక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్న శెట్టి చిట్టిబాబు ఆధ్వర్యంలో సంత బజార్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగంటి సుబ్బారావు, రామబ్రహ్మం, మండల సేవాదళ్ అధ్యక్షుడు గట్ల సర్వేశ్వరరావు, అయ్యప్ప, ఉలవల రాంబాబు, వనమా శ్రీనివాసరావు, గట్ల నాగరాజు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, పగడాల కృష్ణ, బాలయ్య, చాట్ల శ్రీనివాసరావు, దాస్ రోజు రామారావు, పసుమర్తి చిన్నబాబు, తాళ్ల శంకర్ ,బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.






## కొండరెడ్ల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం

### : ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

*అశ్వారావుపేట రూరల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త*

ఆదివాసీల జీవన ప్రమాణాలు మెరుగుపడాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. మండల పరిధిలోని రెడ్డిగూడెం తిరుమలకుంట గాండ్లగూడెం కావడిగుండ్ల గ్రామపంచాయతీల్లో నివసిస్తున్న కొండరెడ్ల ఆదివాసీలకు ఇంటి హక్కు పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పలువురికి పట్టాలు అందజేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏళ్ల తరబడి కష్టాలు



పడుతూ అటవీ ప్రాంతాల్లో జీవిస్తున్న కొండరెడ్లకు సొంత ఇల్లు ఉండాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యమని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆదివాసీలకు భద్రతతో పాటు సౌకర్యాలతో కూడిన జీవితం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఆదివాసీలను అన్ని రంగాలలో ముందుంచేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు పేర్కొన్నారు.

అదేవిధంగా కాంగ్రెస్ నాయకులతో మండల వ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కాంగ్రెస్ పార్టీ మహోన్నతంగా ప్రారంభించి ఏడాదికి ప్రతి కుటుంబానికి 100 రోజులు పని దినాలు కల్పించి కష్టకాలంలో పేద కుటుంబాలను ఆదుకున్న తరుణంలో ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇంత గొప్ప పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించి భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించటానికి ప్రధాన కారకులైన మహాత్మా గాంధీని అవమానపరిచే విధంగా చేపట్టిన చర్యలపై నిరసన కార్యక్రమాలు నిర్వహించి యధావిధిగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, జేష్ట సత్యనారాయణ చౌదరి, ఎంపీడీవో అప్పారావు, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపైకి కొండచిలువ

*దుమ్ముగూడెం .ప్రభాతవార్త*

మండల పరిధిలోని ములకపాడు గ్రామ వద్ద ప్రధాన రహదారిపైకి ఆదివారం సాయంత్రం కొండచిలువ వచ్చింది సమీప ముళ్లపొదల నుండి రహదారిపైకి వచ్చిన కొండచిలువను చూసి ప్రధాన రహదారిపై వెళ్లే ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు వాహనాల రాకపోకలకు తిరిగి ఆ కొండచిలువ రహదారి పక్కనే ఉన్న ముళ్లపొదల్లోకి వెళ్ళింది

## గొల్లపూడి వృద్ధాశ్రమంలో దుప్పట్ల పంపిణీ

*వైరా రూరల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త*

వైరా మండలం గొల్లపూడి గ్రామంలో విశ్వాస వృద్ధుల ఆశ్రమంలో వైరా లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ మిట్టపల్లి నాగేశ్వరరావు దేవి జ్యువెలర్స్ అధినేత అయిన కీర్తిశేషులు మిట్టపల్లి ధనలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేశారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమల్లో



అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని వృద్ధులను ఆదుకోవడంలో గత ఐదు సంవత్సరాలుగా వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు అభినందిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు ఈరోజు వృద్ధాశ్రమంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో మిట్టపల్లి నాగేశ్వరావు వారి అమ్మవారి జ్ఞాపకార్థం 20 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం పట్ల వారి సంతోషం వ్యక్తం చేశారు ముందు కూడా అనేక కార్యక్రమాలు చేస్తూ వైరా లయన్స్ క్లబ్బు దినదినాభివృద్ధిగా అభివృద్ధి చెందాలని మనసారా కోరుకుంటున్నామని వారు ఆకాంక్షి ంచారు . వారి క్లబ్ ఆధ్వర్యంలో పుట్టినరోజులు పెళ్లి రోజులు పురస్కరించుకొని మా వృద్ధాశ్రమలు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆ దేవుని కృపకు పాత్రులు అయ్యారని తెలిపారు ఈ కార్యక్రమంలో వృధాశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## రహదారి మరమ్మత్తుతో తీరిన డ్రైనేజీ సమస్య

*కారేపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త*

రహదారి ప్రక్కన వెదురు పొదలు అలుముకోవడంతో ప్రజలకు డ్రైనేజీ సమస్య తో ఇబ్బందులు పడుతున్న క్రమంలో భాగ్యనగర్ తండా సర్పంచి చొరవతో రహదారి మరమ్మత్తులు పూర్తి చేయడం తో డ్రైనేజీ సమస్య పరిష్కారమైంది భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ రెండవ వార్డు పరిధిలో భూక్య హరిజా నాయక్ ఇంటి పక్కన గల రహదారి వెంబటి వెదురు పొదలు ఏపుగా ఎదిగాయి దీంతో రహదారి సమస్యతో పాటు మురికి నీరు తో. ఎన్నో నెలలుగా స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను గుర్తించిన సర్పంచ్ బానోతు హీరా లాల్ జెసిబి ద్వారా పొదలను తొలగించి రహదారి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామపంచాయతీలో ప్రధాన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే క్రమంలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ప్రధానంగా డ్రైనేజీల పూడిక తొలగించడంతోపాటు రహదారుల ప్రక్కన చెత్తాచెదారం లేకుండా చూస్తామన్నారు. ప్రతిరోజు గ్రామపంచాయతీ ట్రాక్టర్ పంచాయతీలో తిరుగుతున్న క్రమంలో ప్రజలు చెత్తాచెదారాన్ని ట్రాక్టర్ లో వేసే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో పాలక వర్గ సభ్యులు గాంధీ, గ్రామస్తులు దళ్సింగ్, దిలీప్ రాంబాబు గణేష్ నరేష్ రాము, జయంత్ , పంచాయితీ సిబ్బంది హేంచంద్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు బుకింగ్ యాప్ ద్వారానే యూరియా పంపిణీ

### మండల వ్యవసాయ అధికారి

*కారేపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ను ప్రవేశపెట్టిందని దీని ద్వారా రైతులు తమకు కావాల్సిన యూరియాను ముందుగానే బుక్ చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ అన్నారు. కారేపల్లి లో ఆదివారం మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా యాప్ డౌన్లోడ్ చేసుకుని యూరియా బుక్ చేసుకోవాలన్నారు .ఈ యాప్ ద్వారా యూరియా పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, సమయం ఆదా అవుతుందన్నారు. రైతులు యాప్లో తమ పాసుక్ నంబర్ లేదా ఆధార్ వివరాలు నమోదు చేసి, పంట వివరాలు ఇచ్చి బుక్ చేసుకోవాలన్నారు.యాప్ డౌన్లోడ్ గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఫెర్టిలైజర్స్ బుకింగ్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు యాప్లో రైతుల పాస్బుక్ నంబర్ (లేదా ఆధార్ నంబర్), పంట వివరాలు, భూమి విస్తీర్ణం నమోదు చేయాలన్నారు.యూరియా బుకింగ్: చేసుకుంటే రైతుల పంటకు అవసరమైన యూరియా బస్తాల సంఖ్యను యాప్లో బుక్ చేసుకోవలసి ఉంటుందన్నారు. తర్వాత బుకింగ్ ఒక ఐడీ వస్తుందని తెలిపారుబుక్ చేసిన యూరియాను 24 గంటలలోపు, బుకింగ్ ఐడీతో దుకాణానికి వెళ్లి డబ్బు చెల్లించి తీసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.



## రాష్ట్ర సదస్సుకు భారీగా తరలి వెళ్లిన యూటీ ఎఫ్ నాయకులు.

*ఏన్కూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :*

జనగామ జిల్లాలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర..ఐక్య ఉపాధ్యాయ ఫెడరే షన్ రాష్ట్ర సదస్సు కు జిల్లా..ఏన్కూరు మండల నాయకులు భారీగా తరలి వె ళ్లారు.ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని..పిఆర్ సీ నివేదికను తె ప్పించుకొని అమలు చేయాలని..పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను వెంటనే వి డుదల చేయాలని..ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించి డిఇఓ..డిప్యూటీ డి ఇఓ..ఎంఈఓ..లెక్చరర్ పోస్టుల భర్తీ చేయాలని..ఉద్యోగుల పెన్షనర్ల పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని.. గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు పదో న్నతులు కల్పించాలని..పండిట్ పీఈటి పోస్టులను అప్డేట్ చేసి పదోన్నతులు కల్పించాలని..రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని..సి. ఆర్.టీల బకాయిలను వెంటనే చెల్లించాలని..కేజీబీవీ..యుఆర్ఎస్ ల సమ్మె కు కాలానికి జీతం చెల్లించాలని..ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీలను వెంట నే అమలు చేయాలని కోరుతూ..సాధారణ తీర్మానాలను ప్రవేశపెట్టి విద్యార ంగ పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి రాష్ట్రంలో విద్యారంగ పరిస్థితి ఉపా ధ్యాయ సమస్యలను సమీక్షి ంచి తగిన కార్యాచరణ రూపొందించుకుంటార ని..ఆదివారం జనగామలో మాంగళ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన రాష్ట్ర వి ద్యా సదస్సులో తీర్మానం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడాని కి కార్యాచరణ రూపొందిస్తామని టీ.ఎస్.యూ.టీ.ఎఫ్ జిల్లా కార్యదర్శి డి ఎ స్.నాగేశ్వరరావు తెలిపారు.ఏన్కూరు మండలం నుండి టీఎస్ జిల్లా కార్య ద ర్శి డిఎస్.నాగేశ్వరరావు నాయకత్వంలో మండలం నుండి టీ.ఎస్.యూ.టీ. ఎఫ్ నాయకులు భారీగా తరలి వెళ్లారు.తరలి వెళ్లిన వారిలో మండల అధ్య క్షులు బి.రామ్ చంద్,ప్రధాన కార్యదర్శి మూడ్ పుల్లయ్య,మండల నాయకు లు రాఘవరావు,శంకర్ రావు, జె.పుల్లయ్య,శ్యాంకుమార్,నరసింహారావు,లా ల్ సయ్యద్,తోటకూర శ్రీనివాసరావు,బి.సింగ్యా తదితరులు పాల్గొన్నారు.






## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుంది

### ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

*వైరా టౌన్ డిసెంబర్ 28 (ప్రభాతవార్త)*

వైరా నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 185 మంది నిరుపేద లబ్ధిదారులకు 1 కోటి 85 లక్షల రూపాయల విలువైన కళ్యాణ లక్ష్మి శ్రీ షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సంక్షేమం కోసం



కళ్యాణ లక్ష్మి శ్రీ షాదీ ముబారక్, వృద్ధులకు పెన్షన్లు, ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు రుణమాఫీ, రైతుబంధు,మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను నిరుపేదలకు మధ్యతరగతి ప్రజలకు అందించటం వలన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించారని అన్నారు. గెలిచిన సర్పంచులు రాజకీయాలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సి రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, ఏన్కూరు మండల అధ్యక్షులు స్వర్ణ నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంపూడి రోశయ్య, పమ్మి అశోక్, స్థానిక సర్పంచులు మండల అధికారులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలతో రాజకీయ సంకేతం..

### వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ రీ ఎంట్రీ.

*ఏన్కూరు,డిసెంబర్ 28, ప్రభాతవార్త:*

వైరా నియోజకవర్గ రాజకీయాల్లో వైరా నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు లావుడియా రాములు నాయక్ మరోసారి చర్చనీయాంశంగా మారారు.ఇటీ వల వైరా నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ పేరు లేకుండా వెలిసిన ఫ్లెక్సీలు రా జకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.2018 అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా వైరా నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచిన తరువాత లావుడి యా రాములు నాయక్ బీఆర్ఎస్లో చేరి ఎమ్మెల్యేగా పని చేశారు.అయితే తదుపరి ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ నుంచి వైరా నియోజక వర్గం నుంచి ఆ యనకు హై కమాండ్ నుంచి టికెట్ దక్కకపోవడంతో బీఆర్ఎస్ పార్టీకి లా వుడియా రాములు నాయక్ పార్టీకి రాజీనామా చేశారు.అప్పటి నుంచి రాజ కీయంగా స్వతంత్రంగానే ఆయన కొనసాగుతున్నారు.ఈ నేపథ్యంలో కాంగ్రె స్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఏన్కూరు..వైరా..కొని జర్ల.. కారేపల్లి..జూలూరుపాడు మండలాల్లో పార్టీ గుర్తు లేకుండా లావుడి యా రాములు నాయక్ ఫ్లెక్సీలు ప్రత్యేకంగా దర్శనమివ్వడం రాజకీయ ప్రాధా న్యం సంతరించుకుంది.లావుడియా రాములు నాయక్ తిరిగి బీఆర్ఎస్ పా ర్టీలో చేరతారా? లేక కొత్త రాజకీయ వేదికనను ఎంచుకుంటారా? లేదా మరో సారి స్వతంత్రంగా ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధ మవుతున్నారా? అన్న అంశాల పై ఊహాగానాలు మండలంలో జోరందుకున్నాయి.ఈ క్రమములో



ఆయన అ భిమానుల్లో బీఆర్ఎ స్లో చేరితేనే అనుకూలంగా ఉంటుందని గుసగుసలు వినిపి స్తున్నాయి. లావుడియా రాములు నాయక్ తాజా కదలికలు రాజకీయ వ్యూహంలో భాగమేనని విశ్లేషకులు అభిప్రా యపడు తున్నారు. లావుడియా రాములు నాయక్ తదుపరి నిర్ణయం త్వరలో వెలువడే అవకాశాలు న్నాయ ని నియోజక వర్గం వ్యాప్తంగా చర్చ కొనసాగుతోంది.

# నిబద్ధతతో రాజకీయాలు చేస్తేనే మనుగడా....

- పదవులు శాశ్వతం కాదు.. చేసిన పనులే శాశ్వతం..
- పెద్దలు జలగం వెంగళరావు స్ఫూర్తితోనే సత్తుపల్లి కీర్తి, ప్రతిష్ట పెంచుతా....
- గంగారంలో కోటి 50 లక్షలు పనులు శంకుస్థాపనలో మంత్రి తుమ్మల...

**సత్తుపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త:** కోట్ల రూపాయలు సంపాదించిన రాజకీయాల్లో నిబద్ధతతో పనిచేస్తేనే ఎవరికైనా మనుగడ ఉంటుందని, రాజకీయాలు పదవులు శాశ్వతం కాదని చేసిన పనులే శాశ్వతంగా ఉంటాయని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధిలో గంగారం,కిష్టారం ,గ్రామాలుపోటీపడేవని నా చిన్నతనంలో చూసేవాడినని నేడు దాసరి వెంకట్రామిరెడ్డి తనయుడు మధుమోహన్ రెడ్డి గ్రామానికి చేసే అభివృద్ధి కార్యక్రమాలు చూస్తున్నాననిఈ సందర్భంగా తుమ్మల గుర్తు చేశారు. గంగారం గ్రామంలో మండల కాంగ్రెస్ యువనేత గ్రామాభివృద్ధి దాత దాసరి మధుమోహన్ రెడ్డికోటి యాభై లక్షల రూపాయల సొంత నిధులతో ఇంటిగ్రేటెడ్ పంచాయతీ భవనం, ప్రకాష్ నగర్ లో సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు సమక్షంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గానికి పెద్దలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సర్దార్ స్వర్గీయ జలగం వెంగళరావు అభివృద్ధి చేసి పేరు ప్రఖ్యాతలు తెచ్చారని, వారి స్ఫూర్తితో తాను నియోజకవర్గ కీర్తి ప్రతిష్టలు మరింత పెరిగే విధంగా కృషి చేస్తున్నానని ఈ సందర్భంగా తుమ్మల గుర్తు చేశారు. సత్తుపల్లికి పూర్వీకులు ద్వారా మంచి పేరు ఉందని ఆ పేరును కాపాడుకుంటూ వచ్చామని, ఎవరో బయట వ్యక్తులు వచ్చి ఏవో చేస్తుంటారు, అవన్నీ మనం పట్టించుకునే అవసరం లేదని ఆయన అన్నారు. ఇటీవల హవాలా నేరాలతో కొంతమంది కోడిపందాలు పేకాట, క్రికెట్ బెట్టింగులు, ఇసుక



దందాలుపేరు పేరుతో వస్తున్నారని అలాంటి వారిని పట్టించుకునే అవసరం లేదని , ఈ విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందుకు మంత్రి తుమ్మల సూచించారు. గోదావరి జలాలను బేతపల్లి చెరువులోకి వచ్చే ఏడాదిలో తీసుకొచ్చే భాగ్యం శ్రీరామచంద్రుడు కల్పించాడని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారిని సంక్రాంతి నుండి ప్రజలకు అనుసంధానం చేస్తామని 40 నిమిషాల్లో ఖమ్మం చేరుకోవచ్చని మంత్రి చెప్పారు. గ్రామంలో ఎస్సీలు ఎస్టీలు బీసీలు ఉన్న అన్ని రకాల కులాల వారికి కమ్యూనిటీ హాళ్లు ఏర్పాటు చేసిన మధుమోహన్ రెడ్డి కోరిన విధంగా గ్రామంలో ఆర్డబ్ల్యూఈ స్థలాన్ని పరిశీలించమని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు మంత్రి సూచించారు. ప్రతి ఊరికి అన్ని సౌకర్యాలు కల్పించే అవకాశం భగవంతుడు మీ ద్వారా నాకు కల్పించాడని జిల్లాకి ఏ అవకాశం వచ్చిన ముందు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందుకు ఇచ్చిన తర్వాతనే మిగతా ప్రాంతాలకు ఇస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల గుర్తు చేశారు. కోట్ల రూపాయలతో గ్రామానికి అభివృద్ధి పనులుచేసిన మధుమోహన్ రెడ్డి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కాకర్ల రేవతిని గ్రామ ప్రజలు గెలిపించినందుకు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామంలో తన సొంత ఖర్చులతో ప్రజలకు అవసరమైన పనులు చేస్తున్న గ్రామ నాయకులు దాసరి మధుమోహన్ రెడ్డికి మా ద్వారా,ప్రభుత్వం ద్వారా తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తూ ఉంటామని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు అన్నారు. గ్రామంలో ఖాళీగా శిథిలావస్థలో ఉన్న మూడు ఎకరాల ఆర్డబ్ల్యూఈ స్థలాన్ని పేదల ఇళ్ల స్థలాలకు కేటాయించాలని గ్రామాభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద లకు సభా ముఖంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్, సర్పంచ్ కాకర్ల రేవతి, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీ పి వసుంధర యాదవ్, ఐపీఎస్, మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి, సర్పంచులు మందపాటి మోనిక రెడ్డి ,ధారావత్ సునీత కృష్ణ, తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, ఎంపీడీవో సిహెచ్ సత్యనారాయణ, పంచాయతీరాజ్ డి ఈ వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, దొడ్డ శ్రీనివాసరావు, స్థానికులు కోలగాట్ల చెన్నారావు, కావేటి అప్పారావు, జలుపెల్లి వాసు, తదితరులతోపాటుపలుశాఖల అధికారులు, అనధికారులు హాజరైన వారిలో ఉన్నారు.




## డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వద్ద సిసి రోడ్లకు 76 లక్షలు నిధులు విడుదల...

**సత్తుపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త :** సత్తుపల్లి పట్టణం లోని జేవియర్ పార్క్ సమీపంలో ఉన్నడబుల్ బెడ్ రూమ్స్ ఇళ్లకు సిసి రోడ్ లుసైడ్ డ్రైన్స్ నిర్మాణాలకు 76 లక్షల రూపాయలు విడుదల చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు ఆదివారం ప్రకటించారు. అయ్యప్ప స్వామి గుడి వద్దగత ప్రభుత్వం లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఫ్లాట్స్ కు ఏటువంటి రోడ్ సౌకర్యం కనీసం డ్రైనేజి లేని పరిస్థితుల్లో వున్న అపార్ట్మెంట్ కాలనీ ప్రజలు సమస్యలు తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ కీ సుమారు 50 లక్షలు రూపాయలు తో సీసీ రోడ్లు 26 లక్షలు రూపాయలు తో డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ కె నరసింహ,సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణం పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు..



## ఆదివాసీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి...

- ములకలపల్లిలో భారీ బైక్ ర్యాలీ



**ములకలపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** ఆదివాసీల రక్షణ కోసం ఉన్న చట్టాలను ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని ఆదివాసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని చౌటిగూడెం గ్రామంలో సర్పంచులు తానం పద్మ, గడ్డం సుజాత, వాడే రాములు, సోడే చైతన్యలు ఆదివాసీ జెండాను ఊపి భారీ బైక్ ర్యాలీని ప్రారంభించారు.ఈ ర్యాలీ చౌటిగూడెం నుండి ప్రారంభమై మూకమామిడి, జగన్నాథపురం, ములకలపల్లి, మాదారం మీదుగా చాపరాలపల్లి వరకు కొనసాగింది. సుమారు 300 మందికి పైగా ఆదివాసీలు ఈ నిరసనలో పాల్గొని తమ హక్కుల కోసం నినదించారు.ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ నాయకులు ఊకే రవి మరియు ఇతర ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నేళ్లు గడుస్తున్నా ఆదివాసీలకు అందాల్సిన ఎస్టీ ప్రతిఫలాలు దక్కడం లేదని, చట్టాలు కాగితాలకే పరిమితమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రామసభలకు ఉన్న ప్రాధాన్యతను తగ్గించి, పెసా చట్టాన్ని అధికారులు తుంగలో తొక్కుతున్నారని మండిపడ్డారు. అటవీ ప్రాంతాల్లోని ఆర్థిక, ఖనిజ వనరులను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైందని, దీనివల్ల గిరిజనులు ఇంకా అట్టడుగు స్థాయిలోనే ఉండిపోతున్నారని ఆరోపించారు. చాపరాల పల్లి, కుమ్మరిపాడు వంటి గిరిజన గ్రామాలను నాన్‌ఏజెన్సీగా మార్చేందుకు కొంతమంది కుట్రలు చేస్తున్నారని, దీనిని ప్రాణాలర్పించైనా అడ్డుకుంటామని హెచ్చరించారు.ఆదివాసీల ఉనికిని చాటుకోవడానికి మరియు చట్టాలను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు గడ్డం ఉదయ్, పొడియం ప్రేమ్, తాటి రవి, తాటి ప్రవీణ్, కోర్స ప్రసాద్, రామకృష్ణ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గంగారం హైస్కూల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం...

- హాజరైన గవర్నర్ ఓఎస్డి భవాని శంకర్..

**సత్తుపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త:**





సత్తుపల్లి మండలం గంగారం దాసరి వీరారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1981 84 బ్యాచ్ కి చెందిన పదోతరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగానిర్వహించుకున్నారు. దాదాపు 45 సంవత్సరాల క్రితం నాటి పూర్వ విద్యార్థుల కలయిక పలు ప్రాంతాల నుంచి వివిధ ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలలో చేస్తున్న వారు మహిళలు, పురుషులు (పూర్వ విద్యార్థులు) కలుసుకొని తమ యొక్క చిన్ననాటి తరగతి గదులలో జరిగిన సంఘటనలో గురువులు పట్ల ఆనాడు ఎంత మర్యాదగా ఉండేవారము తదితర విషయాలను కలిసి అందరూ నాటి తరగతి గదులలోని స్మృతులను ఒకరినొకరు ఒకసారి స్మరించుకున్నారు. ఇందులో అత్యున్నతమైన ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న గవర్నర్ ఓ ఎస్ డి జమలాపురం భవాని శంకర్ ఎనిమిది తొమ్మిది 10వ తరగతిలో ఉపాధ్యాయులు వివిధసబ్జెక్టులోని పాఠాలు బోధించినవి ఆనాటివి గుర్తుంచుకొని వివరంగా చెప్పటం విశేషం. నాడు గురువులు పట్ల గౌరవం మర్యాద భయం భక్తితో ఉండి నిబద్ధత తో చదువుకునే వాళ్లమని పలువురు పూర్వ విద్యార్థులు తమ తమ జ్ఞాపకాలను తోటి విద్యార్థులతోపంచుకున్నారు. రాష్ట్రస్థాయి లో అత్యున్నత హోదాలో గవర్నర్ ఓఎస్డిగా పనిచేస్తున్న భవాని శంకర్ హాస్పటల్ విషయంలో, స్నేహితులకి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు తోటి విద్యార్థులు భవాని శంకర్ను అభినందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు జమలాపురం భవాని శంకర్ను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దొడ్డ శంకర్రావు, వడ్లపట్ల పణి, మాదిరాజు వాసు ,లవ రెడ్డి ,కుసిరెడ్డి , కూసం పూడి శ్రీనివాస్, ఉడత నేను విశ్వేశ్వరరావు, విజయలక్ష్మి ్మ, మధు, లోకేశ్వరరావు, కామేష్, తదితరులు పాల్గొన్నారు.



## మాదాడి రాజేశ్ కు ఘన సన్మానం

**మణుగూరు, ప్రభాత వార్త, డిసెంబర్ 28:** మణుగూరు మండలంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎన్నికల్లో సమిసింగారం పంచాయతీలో వార్డు మెంబర్ గా గెలుపొందిన మాదాడి రాజేష్ కుమార్ ను మణుగూరు కోల్ ట్రాన్స్ పోర్ట్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు కేతా గిరికుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోల్ ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## భక్తరామదాసు సర్వీస్ సొసైటీ నూతన అధ్యక్షుడుగా పచ్చా తిరుపతయ్య ఎన్నిక

*నేలకొండపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త:*

భక్తరామదాసు సర్వీస్ సొసైటీ నూతన అధ్యక్షుడుగా పచ్చా తిరుపతయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ నూతన అధ్యక్షుడుగా పచ్చా తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శిగా గెల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారిగా దండా రవీంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటుతో పలువురు ఈసీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా భక్త రామదాసు సర్వీస్ సొసైటీ నూతన అధ్యక్షుడు పచ్చాతిరుపతయ్య మాట్లాడుతూభక్త రామదాసు సర్వీస్ సొసైటీ ద్వారా మరిన్ని సేవా





కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్ళనున్నట్టు చెప్పారు. మరింతగా వైద్య శిభిరాలు, క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ మాజీ అధ్యక్షులు ఏటుకూరి వెంకట రామారావు, గెల్లా జగన్ మోహన్ రావు, కనపర్తి కోటేశ్వరరావు, పొన్నగాని శ్రీనివాసరావు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, యలమద్ది లెనిన్, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, వల్లంచెట్ల భాస్కరరావు, గంజికుంట్ల వెంకన్న, ఖాసీం, ఈసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్

### ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి

*నేలకొండపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:*

దశాబ్దాలుగా తెలంగాణ ప్రాంత ప్రజలు ఆకాంక్షి స్తున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని నేలకొండపల్లి వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ప్రజల ఆత్మగౌరాన్ని కాపాడి ప్రత్యేక రాష్ట్రాన్ని అందించి తెలంగాణ ప్రాంత ప్రజల అభిమానాన్ని చూరగొన్నది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళల అండదండలుగా ఉంటారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం నేలకొండపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి ప్రసంగించారు. దేశం కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాట త్యాగాలను ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్ , నెల్లూరి భద్రయ్యా, బొడ్డు బొందయ్యా, రాయపూడి నవీన్, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, గుండా బ్రహ్మాం, పసుపులేటి ఉపేందర్, మహిళా నాయకురాలు పసుపులేటి శ్రీలత, జెర్రిపోతుల సత్యనారాయణ, గుడిబోయిన వెంకటేశ్వర్లు, కూరాకుల నాగేశ్వరరావు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కనమర్లపూడి రమేష్, వాకా శ్రీనాథ్, కొమ్మూరి నరేష్, చిట్టంశెట్టి రాంబాబు, ఎస్.కె సుభాన్ మియా, కైలాసపు వెంకటేశ్వర్లు, మక్తాల రామకృష్ణ , కడియాల నరేష్ పాల్గొన్నారు.



## దేశ సమగ్రత, సమైక్యత, ప్రజాసంక్షేమం, అభివృద్దే ప్రధాని నరేంద్ర మోడీ ధ్యేయం

### మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడి

*నేలకొండపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:*

దేశ సమగ్రత, సమైక్యత, ప్రజల సంక్షేమం, అభివృద్దే కేంద్రం లోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లోని ప్రభుత్వ ధ్యేయమని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ వెల్లడించారు. ఆదివారం నేలకొండపల్లి నందు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ 129 వ



ఎపిసోడ్ టివి కార్యక్రమాన్ని ఆయనతో పాటు బిజెపి శ్రేణులు తిలకించారు. అనంతరం, మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అనేక ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని చెప్పారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా అభివృద్ధి చెందే దేశంగా ఇతర దేశాలకు పోటీగా భారతదేశం అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. బిజెపి పార్టీ పట్ల ప్రజల్లో మంచి ఆదరణ ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరవు, మండల ఉపాధ్యక్షులు కొండా హర్షవర్ధన్, మండల యువ మోర్చా అధ్యక్షులు తంగెల్లా సతీష్, మండల పదాధికారులు గెల్లా నాగసాయి, కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాబు, బ్రమ్మవరపు ఉదయ్, బ్రమ్మవరపు నాగరాజు, గెల్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ వెంకట్ నాయక్.

**పార్టీలకు అతీతంగా లక్ష్మీదేవి పల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం.!!..**

**లక్ష్మీదేవి పల్లి సర్పంచ్ మూడు వెంకట నాయక్**

*తిరుమలాయపాలెం, డిసెంబర్ 28(ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలం లక్ష్మీదేవి పల్లి తండా గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మూడు వెంకట్ నాయక్ ప్రభుత్వ నిధుల విడుదల ఆలస్యం అవుతున్న నేపథ్యంలో, గ్రామ అభివృద్ధి కొరకు తన సొంత నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ మూడు వెంకట్ నాయక్ గతంలో కూడా గ్రామ అభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలు చేశారు. సర్పంచ్ అయిన అనంతరం అభివృద్ధి పనులను వేగవంతం చేశారు. పంచాయతీ పరిధిలోని ఉన్న అన్ని తండాల ప్రజల ఇబ్బందులను గుర్తించి తన సొంత నిధులతో వీధిదీపాలు ఏర్పాటు చేసి తండాలలోని వెలుగుల కాంతులు నింపారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. మంత్రి పొంగులేటి సహకారం అందిస్తే అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని, ముఖ్యంగా పార్టీలకు అతీతంగా అందరూ కలిసి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని, లక్ష్మీదేవి పల్లి తండా గ్రామాన్ని మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో..ఉప సర్పంచ్ మూడు జాలి, మాజీ ఎంపీటీసీ మూడు వీరన్న, మాజీ సర్పంచ్ శ్రీపతి యాదగిరి, మూడు బద్రు భగవాన్, మూడు లస్కర్ తదితరులు పాల్గొన్నారు.






## నూతన సర్పంచులకు కందాళ అభినందనలు

### ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులు అధైర్య పడొద్దు

### నిత్యం ప్రజాక్షేత్రంలో అండదండగా ఉండాలి

*కూసుమంచి, డిసెంబర్ 28 (ప్రభాతవార్త) :*

ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయిన అభ్యర్థులు ఎవరూ అధైర్యపడొద్దని పాలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని, చేగొమ్మ గ్రామంలో ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూసుమంచి మండలంలో వివిధ గ్రామాలలో గెలిచిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన 12 మందిసర్పంచులు, 130 మంది వార్డ్ మెంబర్లు, 15 మంది వైస్ ప్రెసిడెంట్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కందాళ అభ్యర్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ముందుగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో



చేగొమ్మ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన విజయోత్సవ సభలో కందాల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ..ఎన్నికల్లో ఓడిపోయిన వారు అధైర్యపడకుండా, ఓటమికి గల కారణాలను విశ్లేషించుకోవాలని ఆయన సూచించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. 'నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఒక్క రోజు కూడా విశ్రమించలేదు. గెలిచినా, ఓడినా ప్రజలనే నా కుటుంబంగా భావించి పనిచేస్తున్నాను' అన్నారు. కానీ నేటి నాయకులు ప్రజలను దుర్భాషలాడటం సరికాదు అని, ఓట్లేసి గెలిపించినందుకు ప్రజలు ఎందుకు తిట్లు తినాలో ఆలోచించాలి అని అన్నారు. పార్టీలకు, కులాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సర్పంచ్‌లకు సూచించారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మెజారిటీ స్థానాలు కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సర్పంచులు, వైస్ ప్రెసిడెంట్లు, వార్డు మెంబర్లకు, సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న, డీసీసీబీ మాజీ సభ్యులు ఇంటూరి శేఖర్ రావు, కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరన్న, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా, నేలకొండపల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్యా, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాలరావు, జిల్లా సీనియర్ నాయకులు జర్పుల బాలాజీ నాయక్, మాజీ ఎంపీటీసీ బజ్జూరి రాంరెడ్డి, చేగొమ్మ గ్రామ సర్పంచ్ బత్తుల వీరస్వామి, భూక్య బీఖ్యా, కాసాని సైదులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బుక్ చేసుకున్న రైతులకే యూరియా విక్రయించాలి

### కూసుమంచి ఏడీఏ సతీష్

*కూసుమంచి, డిసెంబర్ 28 (ప్రభాతవార్త) :*

యూరియా కావలసిన రైతులు ఆప్ ద్వారా బుక్ చేసుకుని కొనుగోలు చేయాలని కూసుమంచి డివిజన్ సహాయ సంచాలకులు సతీష్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. డీలర్లు అందరూ సోమవారం (నేటి) నుండి కేవలం యాప్ ద్వారా బుక్ చేసుకున్న రైతులకు మాత్రమే యూరియాను విక్రయించాలని తెలిపారు. రైతులు ఆండ్రాయిడ్ మొబైల్ లో గూగుల్ ప్లే స్టోర్ లో ఫర్టిలైజర్ బుకింగ్ ఆప్ ను డౌన్లోడ్ చేసుకుని యూరియాను బుక్ చేసుకోవాలని సూచించారు. రైతులకు వారి భూమి పరిమాణాన్ని బట్టి, వారు వేసిన పంటను బట్టి ఆప్ ద్వారా యూరియా అందించబడుతుందని తెలిపారు. యూరియా కొనుగోలు చేసే రైతులు ఆప్ లో బుక్ చేసుకున్నప్పుడు వచ్చే బుకింగ్ ఐడీని, ఆధార్ కార్డును తీసుకొని రావాలని తెలియజేశారు. రైతులకు ఆప్ ను వినియోగించుకోవడంలో సాంకేతికంగా సహాయం చేయడానికి వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, సహకార సంఘ అధికారులు డీలర్లు, వలంటీర్లు అందుబాటులో ఉంటారని, రైతులు ఎటువంటి సందేహం లేకుండా ఆప్ ను వినియోగించుకోవాలని సూచించారు. రైతులు కూడా ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశంలో సమాలోచన అవసరం

## అక్రిడేషన్ల జీవో 252 ను సవరించేందుకు తక్షణ చర్యలు

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు టి జే ఎఫ్ జర్నలిస్ట్ బృందం వినతి



**ఖమ్మం డిసెంబర్ 28, ప్రభాత వార్త :**
జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంలో సుదీర్ఘ సమాలోచన అవసరమని, అర్బన్ లిమిట్ లోని ఐదు కిలోమీటర్ల వ్యవధిలో ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు వేసుల బాటు లేదని, బిలో పవర్టి కింద ఇళ్ల స్థలాలు ఇచ్చే అవసరం ప్రభుత్వం పరిశీలిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీజేఎఫ్) జర్నలిస్టుల బృందం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు వినతి పత్రం అందించడం జరిగింది. జర్నలిస్టులకు అక్రిడేషన్ల కార్డులు గతం మాదిరిగా అర్హులైన వారందరికీ అందివ్వాలని, 252 జీవోను సవరించాలని, వర్కింగ్ జర్నలిస్టులకు, డెస్క్ జర్నలిస్టులకు ఒకే విధమైన కార్డులను అర్హులైన వారందరికీ అందివ్వాలని, కార్డుల జారీలో కోత విధించే జీవోను తక్షణమే సవరణ చేయాలని, అదేవిధంగా జర్నలిస్టుల చిరకాల వాంఛ అయినా ఇళ్ల స్థలాల పంపిణీ అంశంపై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల బృందం విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పందిస్తూ.. జర్నలిస్టులకు అక్రిడేషన్ల కార్డులు జారీ చేసే అంశంలో ఎటువంటి భేదాభిప్రాయాలు ఉంటే వాటిని పరిగణంలోకి తీసుకొని సవరణ చేస్తామని, జీవో 252 వల్ల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని భావిస్తే వాటిపై తక్షణ చర్యలు తీసుకొని ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు అంశంలో సమాలోచన అవసరమని, అర్బన్ లిమిట్ లోని ఐదు కిలోమీటర్ల పరిధిలో ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అవకాశం లేదని, బిలో పవర్టి కింద ఇళ్ల స్థలాలు కావాలంటే పరిశీలిస్తామని ఆయన స్పష్టం చేశారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాలను క్రోడీకరించి, సొసైటీ ద్వారా ఇవ్వాలనే ప్రతిపాదన పై మరింత న్యాయ నిపుణులతో సుదీర్ఘ అభిప్రాయ సేకరణ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తమ ప్రభుత్వం బిలో పవర్ టి కింద ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంలో పరిశీలిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే టి జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వనం నాగయ్య, ప్రశాంత్ రెడ్డి, దుంపల భాస్కర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజినీకాంత్, కె .హరీష్, మందుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, నాయకులు కళ్యాణ్, సాయి, పానకాలరావు, జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పెంటి వెంకటేశ్వర్లు, సాక్షి నాగేందర్, నల్లమోతు శ్రీనివాస్, వి5 యాదగిరి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మైమరిపించిన కృష్ణావతారం

## ఎంతగానో ఆకట్టుకున్న ఏరు ఉత్సవాలు


## పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

## మిథిలా స్టేడియంలో పులకరింపజేసిన సాంస్కృతిక కార్యక్రమాలు

## మంత్రముగ్ధులైన ప్రజలు

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీస్వామి వారు శ్రీమహావిష్ణువు దశావతారాల ల్లోని 9వ అవతారమైన శ్రీకృష్ణ అవతారంలో ఆదివారం భక్తులకు దర్శనమిచ్చి అమ్మాయి మర్పించారు. మొదటగా అర్చకస్వాములు ఉత్సవమూర్తిని అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షి ణ ద్వారం గుండా మెట్ల నుంచి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు, వేదమంత్రాల నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి కే. దామోదర్ రావు కొబ్బరికాయతో దిష్టితీశారు. అదేవిధంగా ఊరేగింపులో భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరికాయలు కొట్టి నీరాజనం పలికారు. స్వామి వారి ముందు మహిళా బృందం చేసిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల దర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు స్వామి వారికి నైవేద్యం సమర్పించిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భక్తులకు కృష్ణావతార విశిష్టతను వివరించారు. దేవకీ వసుదేవులకు అష్టమ సంతానంగా జన్మించి, దుష్టులైన కంసుడు, నరకాసురుడు, శిశుపాలుడు మొదలైన వారిని వధించి, ధర్మవర్తనులైన పాండవుల పక్షం వహించి, కురుక్షేత్ర సంగ్రామంలో ఉపనిషత్తుల సారాంశమైన భగవద్గీతను అర్జునునికి భోదించి మానవ ఆదర్శాలను, ధర్మాన్ని స్థాపించిన శ్రీమన్నారాయణుని పరిపూర్ణ అవతారం శ్రీకృష్ణావతారం అని, చంద్రగ్రహ బాధలున్నవారు ఈ అవతారాన్ని దర్శించడం వలన శుభ ఫలితాలను పొందుతారని వేదపండితులు వెల్లడించారు. అనంతరం సాయంత్రం వేళ స్వామి వారికి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించి దేవస్థాన ప్రాంగణానికి తీసుకుని వెళ్ళారు. అనంతరం మిథిలా స్టేడియంలో వివిధ కళాకారులు చేసిన సాంస్కృతిక నృత్యాలు, హరికథలు చూపరులను ఆకట్టుకున్నాయి. కాగా శ్రీ స్వామి వారు జనవరి 6వ తేదీన శ్రీ కల్కి అవతారంలో దర్శనమివ్వనున్నారు.

**ఎంతగానో ఆకట్టుకున్న ఏరు ఉత్సవాలు**
జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏరు ఉత్సవాలలో భాగంగా గోదావరి నది తీరం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను, పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. నదీ తీరమంతా పండుగ వాతావరణంతో కళకళలాడగా, సంప్రదాయ అలంకరణలు, రంగురంగుల దీపాల వెలుగులు, కళా వేదికల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమాలు ఉత్సవాలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. గోదావరి ప్రవాహం నడుమ సాంస్కృతిక సుగంధం పరిమళించడంతో అక్కడి వాతావరణం మరింత ఆహ్లాదకరంగా మారింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రతిబింబించాయి. శాస్త్రీయ నృత్యాల సమ్మేళనంతో సాగిన ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయగా, ప్రతి నృత్య రూపం తన ప్రత్యేకతతో ఆకట్టుకుంది. గోదావరి నది ప్రవాహానికి తాళం వేసినట్లుగా సాగిన నృత్యాలు భక్తి, ఆనందం, ఉత్సాహాన్ని ఏకకాలంలో కలిగిస్తూ ఉత్సవాలకు ప్రత్యేక వైభవాన్ని చేకూర్చాయి. కళలు, సంస్కృతి, ప్రకృతి సమన్వయంతో నిర్వహించిన ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ఏరు ఉత్సవాల ముఖ్య ఉద్దేశ్యాన్ని మరింత బలపరుస్తూ, నది ప్రాధాన్యత, పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాయి. ప్రత్యేకంగా చిత్ర కళాకారులు ప్రత్యక్ష చిత్రలేఖనంతో సందర్శకులను ఆకట్టుకున్నారు. గోదావరి నది తీరంలో ఏర్పాటు చేసిన ఓపెన్ ఆర్ట్ స్పేస్‌లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిత్రకారులు తమ సృజనాత్మకతను కాన్వాస్‌పై ఆవిష్కరిస్తూ ఉత్సవాలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. ఈ కార్యక్రమాలు ఏరు ఉత్సవాలను ప్రజల హృదయాల్లో నిలిచిపోయే, మరపురాని అనుభూతిగా మలిచాయని సందర్శకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఏరు ఉత్సవాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పర్యవేక్షి ంచారు.



# శ్రీకృష్ణ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన రామయ్య

**దుమ్ముగూడెం. ప్రభాతవార్త**
శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారు శ్రీకృష్ణ అలంకారంలో ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు ఈనెల 20వ తేదీ నుండి పర్ణశాల దేవాలయంలో స్వామి వారు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిచ్చారు అధ్యయనోత్సవాల్లో 9వ రోజు శ్రీకృష్ణ అవతారంలో దర్శనమిచ్చిన రామయ్యను పర్ణశాలకు వచ్చిన యాత్రికులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమం సాయంత్రం స్వామివారిని పల్లకిలో పెట్టి తిరువీధి సేవ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ఆలయ వేద పండితులు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గంగారంలో కోటి 50 లక్షలు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**సత్తుపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త**



సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో మండల కాంగ్రెస్ యువనేత గ్రామ అభివృద్ధి ప్రదాత దాసరి మధుమోహన్ రెడ్డి (మధు బాబు) ఆధ్వర్యంలో కోటి రూపాయల సొంత నిధులతో ఆధునాతన టెక్నాలజీతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పంచాయతీ భవనానికి రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద ఆధ్వర్యంలో ఆదివారం శంకుస్థాపన చేశారు. ఇదే పంచా యతీలో ప్రకాష్ నగర్ కాలనీలో 50 లక్షల రూపాయల అంచనాలతో సైడ్ డ్రైన్స్ నిర్మా ణాలు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి కాకర్ల రేవతి తో పాటు వార్డు సభ్యులను గెలిపిస్తే పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని బ్రహ్మాండమైన మేనిఫెస్టోను మధు బాబు ప్రకటించి ఎన్నికల్లో ప్రచారం చేయడం జరిగింది. మధుబాబు మేని ఫెస్టోని ఆదరించి ప్రజ లు ఓట్లేసి సర్పంచి తో సహా వారి ప్యానల్ అభ్యర్థుల్ని గెలిపిం చినందుకు గాను ఇచ్చి న మాట ప్రకారం మధుబాబు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయ కులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమా ర్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుచే అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నా యన) ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజ లా రాణి, సర్పంచులు కాకర్ల రేవతి మందపాటి మోనిక రెడ్డి, ధారావత్ సునీత, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపి వసుంధర యాదవ్ ఐపిఎస్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శివ వేణు, ఆ పార్టీ నాయకులు కోలగట్ల చెన్నా రావు, కావేటి అప్పారావు, జల్లిపల్లి వాసుదే వంరావు, కోటమర్తి రమేష్, కోటమర్తి జవహ ర్లాల్, కరాటే రమేష్, బండారు మారేశ్వ రరా వు, అధికారులు అనాధికారులు హాజరైన వారిలో ఉన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బూర్గంపహాడ్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:**
బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో, సారపాక ప్రధాన కూడలిలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ డిసెంబర్ 28 1885లో స్థాపించారని మూడు దశలుగా పోరాటం చేసి పరాయి పాలన నుండి భారతదేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన ఘన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు.



ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, చల్లా వెంకటనారాయణ,మండల మాజీ అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి,స్థానిక ఉపసర్పంచ్ గుండె వెంకటేశ్వర్లు, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, భజన ప్రసాద్, నాగం, వారాల వేణు, దేగల భద్రం, సిర్ర ప్రభాకర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

### - ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావు

**చర్ల,డిసెంబర్28,( ప్రభాతవార్త ):**
పంచాయితీల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని ఎంఎల్ ఏ వెంకట్రావు అన్నారు.చర్ల మండలంలోని గొంపల్లి కేశవాపురం కలివేరు సత్యనారాయపురం గ్రామాలలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాలను ఆయన ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.నియోజకవర్గంలో నూతనంగా ఎంపికైన సర్పంచులను ఆయన అభినందించారు.గ్రామాల అభివృద్ధిలో పంచాతీల పాత్ర కీలకం అని ప్రతి గ్రామ పంచాయతి ఉత్తమంగా నిలవాలని ఆంకాక్షి ంచారు.గ్రామీన ప్రాంతంలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు.ఆయా గ్రామాలలో రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు



చేసిందని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసరావు ఎంపివో వలి ఏఎంసీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు మేజర్ పంచాయతీ సర్పంచ్ సామ్రాజ్యం ఉప సర్పంచ్ కాపుల కృష్ణ కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళీ నల్లపు దుర్గాప్రసాద్ పరుచూరి రవికుమార్ కొటేరు శ్రీనివాసరెడ్డి లంకరాజు అరవింద్ బ్రహ్మానందరెడ్డి ఇర్పా వసంత్ అలవాల బాలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయభాస్కరరెడ్డి బాస్కర్ రావు సతీష్ వాసు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీలు నిలుపుదల చేయాలి

**దుమ్ముగూడెం. ప్రభాతవార్త :**



శ్రీ వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు పూర్తయ్యే వరకు ఇసుక లారీలు తిరగకుండా నిలుపుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు రావులపల్లి పృథ్వి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల పరిధిలోని తూరుబాక గ్రామ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న కల్వర్టు వద్ద వాహనాల రాకపోకులకు దుమ్మిదూళి పైకి లేచి ప్రయాణికులు తీవ్ర



ఇబ్బందుల పాలవుతున్నారని అలాగే ములకపాడు లక్ష్మీ మ్నగరం గ్రామాల వద్ద కూడా దుమ్మి ధూళితో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పాలు అవుతున్నారని ఆయన గుర్తు చేశారు వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు జరుగుతున్న సమయంలో భద్రాచలం నుండి పర్ణశాలకు అనేకమంది యాత్రికులు స్వామివారి దర్శనం కోసం వెళ్లి వచ్చే సమయంలో తీవ్రంగా పైకి లేస్తున్న దుమ్మి ధూళి వలన యాత్రికులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారని ఆయన అన్నారు ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు ముగిసేంతవరకు ఇసుక లారీలు తిరగకుండా ప్రభుత్వ అధికారులు నిలుపుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**దుమ్ముగూడెం .ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవాన్ని దుమ్ముగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం ఘనంగా నిర్వహించారు మండల పరిధిలోని లక్ష్మీ మ్నగరం గ్రామం వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను



ఆవిష్కరించారు అనంతరం కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన కురువృద్ధులను సన్మానించారు పార్టీకి వారు చేసిన సేవలను కొనియాడారు కాంగ్రెస్ పార్టీ కురువృద్ధులైన కోడికృష్ణ సీరపు వెంకట రమణారెడ్డి వాకచర్ల కృష్ణ తాళ్లూరి సూర్యారావు పూనెం బాపనయ్య అయ్యప్ప రెడ్డి అప్పాజీ లను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పలువురు దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పంజాల ఐలయ్యకు తెలుగు భాష సేవ స్ఫూర్తి జాతీయ పురస్కారం

**ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 28 ప్రభాతవార్త:**



ఖమ్మం చెందిన రచయిపంజాల ఐలయ్యకు తెలుగు భాష సేవ స్ఫూర్తి జాతీయ పురస్కారం అందుకున్నారు. ఆదివారం సాయంత్రం విజయవాహనుమంతరాయ గ్రంథాలయం లో తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ మరియు ఉషోదయ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుఅడిషనల్ ఎస్పీ గోసాల చారిటబుల్ ట్రస్ట్ డా. జి మురళీకృ విశ్రాంతి సీనియర్ అధికారి డా. జి కొండలరావుడాక్టర్ జి జగదీశ్వర్ రావు న్యాయవాది హైదరాబాద్ డా.జి జగదీశ్వర్ రావు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డేవిడ్ రావు రిటైర్డ్ పోలీస్ అధికారి వి డి ఎం ప్రసాద్, గారి చేతుల మీదుగా పంజాల ఐలయ్యకు తెలుగు భాష సేవ స్ఫూర్తి జాతీయ పురస్కారం జాతీయ పురస్కారం అందజేశారు .ఖమ్మంరచయితలు కళాకారులు ఉద్యోగులు పలువురు ఐలయ్యకు అవార్డు అందజేసిన సందర్భంగా అభినందనలు తెలిపారు.

## బైక్‌ను ట్రాక్టరు ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి...

**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన అన్నపురెడ్డిపల్లి మండలంలోని జానకిపురం(ఊటుపల్లి) గ్రామంలో ఆదివారం రాత్రి నెలకొంది.కంకర్ లోడుతో రాజాపురం వైపుగా వెళ్తున్న ట్రాక్టర్.ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం(పల్సర్ బైక్)పై ప్రయాణిస్తున్న రాజాపురం (నరసాపురం) గ్రామానికి చెందిన జోరీగల వెంకటేశ్వరరావు(38) వాహనమును ఢీకొనగా ప్రమాద స్థలంలోనే మృతి చెందాడని.గ్రామస్థులు తెలిపారు.సంఘటన స్థలానికి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహారెడ్డి చేరుకొని.ప్రమాదంను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలియజేశారు.మృతుడికి భార్య,కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు కొత్తగూడెంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.







